VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం. 302A

విశాలాంధ్ర

విజయవాడ] 24-10-1963 * గురువారం • [సంపుటి 13 సంచిక 210

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 28.00	రు. 30.00
ఆరు మాసాలు	రు. 14.00	రు. 15.00
మూడు మాసాలు	రు. 7.00	రు. 7.75
ఒక మాసం	రు. 2.40	రు. 2.60

కుష్ఠు బొల్లి సమస్త మేహ వ్యాధులకు
మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్సిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ నూరావురం. కర్నూలు జిల్లా.

పశ్చిమ దేశాల ఒత్తిడికి చలించక తటస్థ విధానం అవలంబిస్తున్న ఆసియా - ఆఫ్రికా దేశాలు

సిరిమావో గౌరవార్థం జరిపిన విందులో కృశ్చేవ్ అభినందన

మాస్కో, అక్టోబరు 22

పశ్చిమ దేశాలవారు ఎంత ఒత్తిడి తెస్తున్నా చలించకుండా, తదేక దీక్షతో తటస్థ విధానాన్ని అనుసరిస్తున్న అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలను సోవియట్ ప్రధాని కృశ్చేవ్ గతరాత్రి అభినందించారు.

ప్రస్తుతం సోవియట్ పర్యటనలో వున్న సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే గౌరవార్థం సోవియట్ ప్రభుత్వం గత రాత్రి క్రెమ్లిన్ భవనంలో ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ కృశ్చేవ్ ఈ ప్రశంసావాక్యాలు పలికారు.

శాంతి, శాంతియుత సహజీవన విధానాన్ని అనుసరిస్తున్నందుకు సింహళ నాయకులను ఆయన అభినందించారు.

కృశ్చేవ్ ఇంకా ఇలా అన్నారు:

"ఇటీవలనే స్వాతంత్ర్యం పొందిన ఆసియా, ఆఫ్రికా దేశాలు ఈ విధానాన్ని చాలగట్టిగా బలపరుస్తున్నాయి. మీ దేశంతో సహా ఈ దేశాలలో అనేకం చేబట్టిన తటస్థ విధానం ఈ శాంతి, శాంతియుత సహజీవన సూత్రాలపైనే ఆధారపడి ఉంది.

"ఈ తటస్థ వంతానుండి ఈ దేశాలను ప్రక్కకు మళ్ళించి, ఇటీవలనే సాధించుకొన్న తమ స్వాతంత్ర్యాన్ని, కూలదోసి వేయడానికి సామ్రాజ్యవాద దురాక్రమణకారులు పూనుకున్నాయి."

సింహళదేశంలోని విదేశీ మూడె గుత్తస్వామ్యాల వంశాలను జాతీయంచేసినందుకనేకో, పశ్చిమ దేశాలు సింహళ ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడినీ, అమెరికా ప్రభుత్వం తన సహాయాన్ని ఉపసంహరించుకోవడాన్నీ ఉద్దేశించి కృశ్చేవ్ తన ప్రసంగంలో యిలా అన్నాడు.

వట్టి స్వప్రయోజనాలతోనే వ్యవహరించిన విదేశీవర్గాల ఒత్తిడికి మీదేశం బాగా గురైంది. స్వార్థబుద్ధిచేత సోవియట్ మొదలైన దేశాలు అందజేసిన సహాయంతో మీరు ఈ పరీక్షలో ప్రశంసనీయంగా నెగ్గారు" అని కృశ్చేవ్ అన్నాడు.

శ్రీమతి సిరిమావో బండారనాయకే యీ సందర్భంలో ప్రసంగిస్తూ, సోవియట్‌నుండి సింహళం నేర్చుకోవలసినది ఎంతో ఉన్నదన్నారు. సింహళం ఎదుర్కొంటున్న యిబ్బందులను అధిగమించి, ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు సోవియట్ యికముందు కూడా తోడ్పడగలదని ఆశిస్తున్నామని అన్నారు.

"ప్రపంచాన్ని కంటికి శాంతి అత్యావశ్యకమని మేము స్పష్టంగా గుర్తిస్తున్నాము. ఎన్ని చిక్కులెదురైనా సరే శాంతిసంరక్షణకై పోరాడుతామని మేము హామీ ఇవ్వగలము. భారత చైనా దేశాలమధ్య వచ్చిన తగాదా పరిష్కారానికై కృషిచేయడానికి, ఈ సూత్రాన్ని అనుసరించే మా ప్రభుత్వం చొరవతీసుకుంది. ఈ తగాదా శాంతియుతంగా పరిష్కారం కాగలదనే మేము ఇప్పటికీ ఆశిస్తున్నాము."

సోవియట్, సింహళ దేశాలమధ్య స్నేహ, సహకారాలకు ఈ విందులో టోస్టులిచ్చారు.



తమ పార్టీలో చేరవలసిందిగా టిటోకు స్వతంత్రపార్టీవారు లేఖలు వ్రాసినట్లు వార్త.

కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ అతిక్రమణకు పాక్ యత్నం

రావల్పిండి, అక్టోబరు 22

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌వారిచేత కాశ్మీర్‌లోని యుద్ధవిరమణ రేఖను అతిక్రమింప జేయడానికి భారతదేశపు కాశ్మీర్ ప్రాంతంలోకి ఈ ప్రాంతంనుండి ప్రజలను అక్రమంగా పంపించడానికి, పాకిస్తాన్ ప్రభుత్వమూ, ప్రతిపక్షపార్టీలూ ఏకోన్ముఖంగా సన్నద్ధమవుతున్నట్లు కనబడుతూంది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుడుగా పాకిస్తాన్‌లో చలామణీ అవుతున్న కె. హెచ్. ఖుర్షీద్ తమేళ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో వలలై నిమిషాలపేపు సంభాషణలు జరిపారు. ఆ తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ, తన "ప్రభుత్వం" (పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రభుత్వం) కాశ్మీర్‌లోని యుద్ధ విరమణ రేఖను గుర్తించడంలేదని తెలిపారు. కాశ్మీర్ ప్రజలకు ఈ రేఖ వర్తించదనీ, వారు తమ ఇష్టంవచ్చిన ప్రాంతాలకు యదేచ్ఛగా వెళ్ళడానికి ఇదేమీ ఆటంకం కాదనీ కూడా ఆయన అన్నారు. పాకిస్తాన్ ప్రభుత్వం స్వీకరించిన అంతర్జాతీయ వైఖరి ఒక్కటే ఈ యుద్ధవిరమణ రేఖను అతిక్రమించడానికి ఆటంకంగా ఉందన్నారు.

కాశ్మీర్‌లోని యుద్ధవిరమణ రేఖను చిక్కరించడం విషయమై ప్రభుత్వపు వైఖరి ఎటువంటిదయినప్పటికీ నైతికంగాను, చట్టరీత్యానూ అందుకు తమకు గల సర్వహక్కులనూ వినియోగించదలచుకున్నామని, ప్రతిపక్షాలలో ఒకటయిన 'కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సు' తాలూకు 'ఏముక్తి' సంఘం, ప్రకటించింది. కాశ్మీర్ యుద్ధ విరమణరేఖను భగ్నం చేయడంకోసం గత మే మాసంలో ఈ కమిటీ పెద్దఎత్తున వలంటీర్లను సమీకరించేందుకు నిశ్చయించుకొంది. కాని, పాక్ ప్రభుత్వం దానిని తీవ్రంగా హెచ్చరించింది. కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను తానే తీసుకుంటానని, ఆ హెచ్చరికలో తెలిపింది.

అయితే, పాక్ ప్రభుత్వం తానప్పుడువ్యక్తం చేసిన వైఖరికి విన్నంగా ఇప్పుడు వ్యవహరించదలచుకొన్నట్లుంది. భారత ప్రభుత్వం దురాక్రమణ జరుప తలపెట్టిందనీ, దీనివల్ల ఏర్పడగల పరిస్థితిని 'ఆజాద్ కాశ్మీర్' (పాక్ ఆక్రమిత కాశ్మీర్) 'ప్రభుత్వ' సేనలు ఎదుర్కోగలవనీ, ఆ 'ప్రభుత్వానికి సంపూర్ణ సహాయ సహకారాలను తాము వాగ్దానం చేశామనీ, కొద్ది రోజుల క్రితం పాక్ ప్రభుత్వం తెలిపింది.

ఐ.రా.సలో ఆల్బేనియా భారత ప్రతినిధుల వాగ్వివాదం

ఐ.రా.స అక్టోబరు 23

ఐ.రా.స సర్వసభ్య సమావేశంలో భారత ఆల్బేనియా ప్రతినిధులు ఒకరి నొకరు గట్టిగా దూషించుకున్నారు.

ఆల్బేనియాను 'చైనా వాణి'గా భారతదేశం విమర్శిస్తే భారతదేశం తటస్థ విధానాన్ని భూతుకంగా విడనాడిందని ఆల్బేనియా విమర్శించింది.

ఆల్బేనియా విదేశాంగమంత్రి ప్రసంగానికి భారత శాశ్వతప్రతినిధి శ్రీ వి. ఎన్. చక్రవర్తి నేటి ఐరాస సర్వసభ్యసమావేశంలో జవాబు చెబుతూ, ఆల్బేనియా వాస్తవాలను వక్రీకరించిందనీ నిజాన్ని మరుగుపరచిందనీ విమర్శించారు.

ఆయన ఇలా అన్నారు:

"గత ఆపరాలు కాలంలో భారతదేశంపై చైనా దురాక్రమణచేసిన విషయం యావత్ ప్రపంచానికి తెలుసు. బహుశా ఆల్బేనియాలాంటి కొద్ది దేశాలమినహా తూర్పు, పశ్చిమదేశాలన్నీ దీనిని అంగీకరించాయి. ఇప్పటికీ మా భూభాగానికి చెందిన 38 వేల చదరపుమైళ్ళభాగం చైనా ప్రభుత్వ ఆక్రమణలో ఉంది."

ఆల్బేనియా ప్రతినిధి ప్రసంగిస్తూ సరిహద్దు సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని చైనా ఎల్లప్పుడూ ప్రకటిస్తూనే ఉన్నదని, సరిహద్దు దేశాల భూభాగాలను భారత దేశం కబళించేందుకు ప్రయత్నిస్తూన్నట్లు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రసంగాన్ని ఆ ప్రతినిధి ఉల్లేఖించారు.

భారతదేశం తటస్థ విధానాన్ని విడనాడిందనడానికి ఆనాటి రక్షణ ఉత్పత్తిమంత్రి శ్రీ కృష్ణమాచారి, భారతరాష్ట్రపతి రాధాకృష్ణన్ అమెరికా పర్యటనలు, సమష్టి వైమానిక విన్యాసాలు, వాయిస్ ఆఫ్ అమెరికా ఒప్పందం తార్కాణాలని ఆ ప్రతినిధి అన్నారు.

శాంతియుత పరిష్కారాన్ని చైనా కాంక్షిస్తూందన్న అల్బేనియా ప్రతినిధికి శ్రీ చక్రవర్తి సహధానం చెబుతూ, కొలంబో ప్రతిపాదనలను చైనా ఎందుకంగీకరించలేదని ప్రశ్నించాడు.

"శాంతియుత సహజీవన విధానాన్ని అనిస్తూనే, శాంతి లక్ష్యాలను, ఆసియాలో సహోదరత్వాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశపూర్వకంగా మోసగించే విధానాన్ని చైనా అవలంబిస్తోంది."

"సాధారణంగా అల్బేనియాను జవాబుచెప్పే అవసరం లేదు. కాని, చైనా వాటిని ప్రతిధ్వనించే స్తే, భారతదేశంపై అసంబద్ధ విమర్శలు సాగించినందుకు ఈ జవాబు చెప్పవలసి వచ్చింది" అని శ్రీ చక్రవర్తి అన్నారు.

కరీంనగర్ జిల్లాలో పంటలకు తీవ్రనష్టం

అనావృష్టివల్ల బావుల్లో నీరులేనిస్థితి; శ్రీ చొక్కారావు ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 22

ఈ సంవత్సరం సకాలంలో వర్షాలులేనందువల్ల పంటలు దెబ్బతిన్నాయని, చాల ఎక్కువ ప్రాంతాలలో పునాస పంట చాలవరకు దెబ్బతిందని తాను కరీంనగర్‌జిల్లాలో పర్యటించినపుడు అనేకమందిరైతులు ప్రతిపాదించగా తెలియజేసినట్టు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ చొక్కారావు నేడు ప్రకటించారు.

తెరువులలో నీరు ఎండిపోయిందని, ఉన్న నీరు నీహత్రం చాలని దుస్థితిని రైతులు ఎదుర్కొంటున్నట్టు తాను గుర్తించానని, ఆయన ప్రకటించారు. మరికొన్ని ప్రాంతాలలో నీరు వున్నప్పటికీ నీటి పట్టడంవల్ల పంటలు దెబ్బతిన్నాయని ఆ ప్రకటనలో ఉంది.

నీటి వనరులు లేనందువల్ల రెండవపంట కూడ దక్కని రైతులదుస్థితి ఎంత తీవ్రంగా ఉంటుందో ఊహించవచ్చునని శ్రీ చొక్కారావు అన్నారు.

బావులను మరమ్మతు చేసేందుకు రైతులకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలు ఇవ్వాలని శ్రీ చొక్కారావు విజ్ఞప్తి చేశారు.

పంటలు దెబ్బతిన్న రైతులకు పునరావాసం కల్పించేందుకై ప్రభుత్వం ముఖ్యంగా రెవెన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తగు చర్యలు తీసుకోవాలని, ఉద్యోగ వసతిని కల్పించేదుకై రోడ్ల నిర్మాణం సాగించాలని చిన్న తరహాసిటి పరిశ్రమలు మరికొన్నిటి నిర్మించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అవిటి బాలల చిత్రరచన పోటీలు

నలుగురు భారతీయ బాలలకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

లండన్ కామన్వెల్త్ సొసైటీ అనే ఒక సంస్థ యిటీవల ఏర్పాటుచేసిన చెవిటి, మూగ బాలల చిత్రరచనా పోటీల్లో, నల్గురు భారతీయ బాలలకు బహుమతులు లభించాయి.

ఢిల్లీలోని లేడీఇర్విన్ స్మారక పాఠశాలలో చదువుకుంటున్న అనీర్‌జైన్ అనే 8 సంవత్సరాల బాలునికి 8-10 సంవత్సరాలమధ్య వయస్సు గ్రూపులో ప్రథమ బహుమతి లభించింది. ఈ బాలుడు "పాఠశాల గేటు" అనే చిత్రం వేశాడు.

ఇదే గ్రూపులోని రెండవ బహుమతి ఢిల్లీలోని పురో పాఠశాల విద్యార్థి అశాసహాజన్ వేసిన "కొండకోన" అనే చిత్రానికి లభించింది.

11-13 సంవత్సరాల వయస్సు గ్రూపులో సుభాష్‌బోస్ అనే బాలునికి మొదటి బహుమతి (మంచుపాలు" అనే చిత్రానికి), 14 సంవత్సరాలపై గ్రూపులో అమర్ అనే విద్యార్థి చిత్రించిన "ప్రొద్దుతిరుగుడుపూవు" అనే చిత్రానికి మరో మొదటి బహుమతి యిచ్చారు.

సుచేత కృపలానీకి పరాభవం

సభనుండి బయటకు వెళ్ళమని స్పీకర్ ఆదేశం

లక్నో, అక్టోబరు 23

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ, ఆమె మంత్రిపర్గ సభ్యుడు శ్రీ బనార్సీదాస్, మరో కాంగ్రెసు సభ్యుడు రామమూర్తిఆచార్ దొడ్డిదోవను శాసనసభలో ప్రవేశించినందున వారిని లోపలికి ప్రవేశించరాదని స్పీకర్ ఆదేశించారు.

ఉత్తరప్రదేశ్ క్షేత్ర సమితి, జిల్లా పరిషత్తు (సవరణ) బిల్లులపై ప్రతిపక్షం సవాలుపై ఓటింగు తీసుకోవలసి వచ్చింది. దానిపై ఓటింగు తీసుకోడానికి గంట కొట్టగానే ముఖ్యమంత్రి, మరిఇద్దరు ముఖద్వారంనుండిగాకదొడ్డిదారిని సభలోకి ప్రవేశించారు. అందుకు ప్రతిపక్ష సభ్యులు వారా విరంగా బోట్లను లెక్కించే సమయంలో దొడ్డిదారిని ప్రవేశించినందుకు అభ్యంతరం చెప్పారు. వారి అభ్యంతరాన్ని డిప్యూటీ స్పీకర్ శ్రీ మోతిలాల్ మన్నించి, ముఖ్యమంత్రినీ ఆమెతో వచ్చిన యిద్దరినీ బయటకు వెళ్ళవలసిందిగా కోరారు.

ప్రతిపక్ష సభ్యులంతా ఒక్కసారి లేచి బలవంతపు హర్షధ్వానాలు చేశారు.

ఆ తరువాత బిల్లుపై వోటింగు తీసుకొన్నారు. 71-41 వోట్లతో బిల్లు ఆమోదించబడింది.

రాజమండ్రిలో బియ్యం ధరల పెరుగుదల

నెలరోజులనాటి కంటె అక్కుళ్లు బస్తాకు రు. 8 ల ధర పెచ్చు

రాజమండ్రి, అక్టోబరు 23

రాజమండ్రిపట్టణ యువజన సంఘాధ్యక్షులు శ్రీ ఏటూరి సీతారాం, కార్యవర్గ సభ్యులు శ్రీ జవ్వాది గంగరాజుగార్లు సంయుక్తముగా యీ క్రింది ప్రకటన చేశారు.

"మన రాష్ట్రంలో చాలా జిల్లాలు వర్షాభావమువల్ల నంటలు దెబ్బతిన్నట్లు వార్తలు వస్తూనే యున్నవి. 'కొన్ని జిల్లాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించండి' అనే ఆందోళనకరమైన వార్తలు వచ్చినవి. ఈ వార్తలు ఆధారం చేసుకొని ధాన్యం నిల్వలువేసిన పెద్దరైతులు మిల్లర్లు విపరీతమైన ధరలు పెంచివేస్తూ యున్నారు. ఆ ధరలతోబాటు బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ఇకముందు ఎలాయుండునో ఊహించలేకుండా యున్నాము. అసలే జీవన స్థాయి మిక్కిలి దీనస్థితిలో యున్న ఈ దుర్దినాలలో యిలా విపరీతంగా ధరలు పెరిగిపోతోవుంటే కార్మిక, మధ్యతరగతి ప్రజలు మిక్కిలి దారదలకు గురి అయి జీవన స్థాయి మిక్కిలి దిగజారిపోవుట నిశ్చయం.

నేడు రాజమండ్రి బియ్యం మార్కెటు స్థితి

సెప్టెంబరు అక్టోబరు

100 కి. జి. గల		
„ అక్కుళ్లు బస్తా	రు. 80	రు. 88
„ ఎన్.ఎల్.ఓ.		
బియ్యంబస్తా	రు. 64	రు. 70
„ కిలోబియ్యంబస్తా	రు. 68	రు. 72

గాన పట్టణ రాజకీయ పార్టీలు, సాంఘిక సంస్థలు నేటి విపరీత ధరల స్థితిని ప్రభుత్వం వారి దృష్టికి తీసుకొనివస్తూ చొరవతీసుకోలు తెరుచుటకు ఆందోళన చేస్తూ తీర్మానములు చేసి పంపించవలసినదిగా కోరుచున్నాము.

సోవియట్ విద్యా మంత్రితో భారత ప్రతినిధి చర్చలు

మాస్కో, అక్టోబరు 22

భారత - సోవియట్ దేశాలకు చెందిన విద్యా నిపుణుల మధ్య సహకారాన్ని పెంపొందించుకొనే విషయాన్ని గురించి, భారత విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ప్రేమ్ కృపాల్, నేడు సోవియట్ విద్యాశాఖామంత్రి శ్రీ వి. ఎల్యుటిన్‌తో సంప్రదింపులు జరిపారు.

భారతీయ విద్యాసంస్థలకు యంత్ర పరికరాలను సమకూర్చుటం గురించీ, ఉభయదేశాల మధ్య విద్యానిపుణులను పరస్పరంమార్చుకునే విషయంగురించికూడా చర్చలు జరిగాయని టాస్ ప్రకటించింది.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ

చీరాలలో నవంబర్ 2,3 తేదీలలోనేజరుగుతుందని ప్రదేశ్ వ్య. కా. సం. ప్రధాన కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, అక్టోబరు 23

ప్రదేశ్ వ్యవసాయకార్మిక మహాసభ మొదట్లో ప్రకటించినట్లు నవంబరు 2, 3 తేదీలలోనే జరుగుతుందని ప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ తురుమెళ్ళ గోవిందయ్యగారు నేడొక ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనలో ఇలా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సమావేశం నవంబర్ 2వ తేదీవరకు హైదరాబాద్‌లో జరుగుతుందనే భావంతో నవంబర్ 2,3 తేదీలలో ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ జరుగదని వాయిదా వేస్తూ ప్రకటన చేశాను. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ముఖ్యులు అంతా పాల్గొంటారు. అందువలన వ్యవసాయ కార్మిక మహాసభను వాయిదావేయ వలసిందిగా కొంతమంది వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులు కూడా కోరారు. దీని వనుసరించి మహాసభను తాత్కాలికంగా వాయిదా వేశాను. ఈ వాయిదాను అంతా అంగీకరిస్తారని ఆశించాను.

అయితే సంఘ అధ్యక్షులైన శ్రీ బాపనయ్యగారితో సహా మరికొంతమంది రాష్ట్ర ముఖ్యులు అట్టి వాయిదాను అంగీకరించలేదు. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం వ్యవసాయ కార్మిక మహాసభకు ఇబ్బంది కలిగించదని, వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ నిర్ణయం ప్రకారం ప్రదేశ్ మహాసభ జరుపవలసిందేనన్నే భావముతో ఉన్నారు. అందువలన రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభను నవంబరు 2, 3, తేదీలలో గుంటూరు జిల్లా చీరాలలో జరుపడమే ఉచితమని భావిస్తున్నాను. ఈ మహాసభకు రాష్ట్రం నలుమూలలనుండి ప్రతినిధులుహాజరై మహాసభను జయప్రదంజేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం మహాసభ ప్రాతిపదికను నిర్ణయించింది.

ఉభయ గోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఖమ్మం, నల్లగొండ జిల్లాలనుండి ప్రతి జిల్లాకుకు ముగ్గురు ప్రతినిధుల చొప్పున, శ్రీకాకుళం, అనంతపూర్, చిత్తూరు, వరంగల్లు మెదక్ జిల్లాలనుండి ప్రతిజిల్లాకు ఇద్దరు ప్రతినిధుల చొప్పున, ఇతర జిల్లాల నుండి అనగా విశాఖ, కడప, కర్నూలు, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాలనుండి ప్రతి జిల్లాకుకు ఒక ప్రతినిధి చొప్పున మహాసభకు ప్రతినిధులుగా రావాలని ప్రాతిపదికను కార్యనిర్వాహక వర్గ సమావేశం నిర్ణయించింది.

ప్రత్యేక వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం నిర్ణయించిన ప్రాతిపదికను మార్చేటికి, ప్రతినిధుల ఎన్నికలు జరుగుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కార్యవర్గం నిర్ణయించిన ప్రాతిపదికను మార్చే అధికారం ఏ జిల్లాకుగాని, బ్లాకుకు గాని లేదు. రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించి, గతములో అందరికీ తెలియజేసిన ప్రాతిపదికపైననే మహాసభ జరుగుతుంది. దానికి అనుగుణంగానే ప్రతినిధులు ఎన్నికలు జరుపవలసిందిగా మరొకసారి తెలుపుతున్నాను."

రైలు ప్రమాదంలో 5గురు కూలీలమరణం

రాయనపాడు స్టేషన్‌లో దుర్ఘటన

ఎర్రుపాలెం, అక్టోబరు 23

రాయనపాడుస్టేషన్ సమీపంలో గతరాత్రి ఒక గూడ్సు రైలుబండ్రిందపడి 5 గురు గాంగ్ కూలీలు మరణించారు. మరో 13 గురు తీవ్రంగా గాయపడినట్లు ఇక్కడికి వార్త అందింది.

నిన్న వచ్చిన గాలివానకు గాంగ్ కూలీలు గూడ్సు రైలు పెట్టెక్రింద తల దాచుకొని వుండగా ఈ ప్రమాదం సంభవించింది. గూడ్సు బండి మంటింగ్‌కోసం కదలడంతో దాని క్రింద పడ నల్గిపోయినవీరు చనిపోయారనితెలుస్తున్నది.

విశాలాంధ్ర

పరస్పర విరుద్ధ ధోరణులు

ధరలను అదుపులో పెట్టటం ఎలాగా అని తాను తీవ్రంగా ఆలోచిస్తున్నానని, ప్రభుత్వం అందుకుగాను ఏవో కొన్ని చర్యలను తీసుకోక తప్పదని ఆర్థికమంత్రి కృష్ణమాచారి మద్రాసు పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ అన్నారు. ధనికవర్గాల పన్నుల ఎగవేత జాస్తిగా ఉన్నదని అమ్మకం పన్నులో 20 శాతం ఆదాయపు పన్నులో 40 శాతం మాత్రమే వసూలవుతున్నదని శ్రీ కృష్ణమాచారి అంగీకరించారు. ఈ పన్నుల ఎగవేత ఫలితంగా ధనిక వర్గాల జేబుల్లో మిగిలిపోతున్న మొత్తం 200 కోట్ల ధనం ప్రతివీటా బొంగుమార్కెట్లోకి ప్రవేశిస్తున్నదని, ఈ ధనంతో వ్యాపారస్తులు ధాన్యం కొని నిల్వచేసి ధరలను కృత్రిమంగా పెంచివేస్తున్నారని ఆర్థిక మంత్రి తెలియజేశారు.

పరోక్షపన్నుల విధింపుకు కారణం వ్యక్తిగతంగా వ్యతిరేకమని, బొంగు మార్కెట్లోకి ధనం పెద్దఎత్తున ప్రవేశించటానికి ఈ పన్నుల విధానంకూడా ఒక కారణమనిఅన్నారు.

కొన్ని వస్తువుల విషయాలను నిర్మొహమాటంగా అంగీకరించినందుకు ఆర్థికమంత్రిని అభినందించవలసిందే. అయితే ఈ సమస్యనూ ఎలా పరిష్కరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనేదే అసలు ప్రశ్న.

అన్ని రంగాలలోనూ ప్రభుత్వం తన విధానాలను పునఃపరిశీలన చేస్తున్నదని, ప్రణాళికా సంఘ నిర్మాణంలో కూడా పెద్ద మార్పులు రావచ్చునని ఆర్థిక మంత్రి అంటున్నారు

ప్రభుత్వం ఏ మేమార్పులు చేస్తుందో, ప్రణాళికా సంఘం ఏరూపాంతరం ధరిస్తుందో తెలియదు

కాని ఆర్థిక మంత్రి ప్రసంగాలనే పరిశీలిస్తే ఆయన భావాలు పరస్పర విరుద్ధాలుగా ఉన్నవని మాత్రం స్పష్టంగా చెప్పవచ్చు.

పన్ను ఎగవేత, బొంగు మార్కెట్లో ధనం చలామణీ, ధరల పెరుగుదలకు కారణాలని ఆయన అంగీకరిస్తూనే, మరొకవైపున, ప్రైవేట్ పెట్టుబడిదారులకు బ్యాంకులు, ఇతోధికంగా రుణసౌకర్యాలు కలిగించాలంటూ ఇటీవల ఒక ప్రసంగంచేశారు ఆ ప్రసంగానికి తాను బద్ధించంగా కట్టుబడి ఉన్నట్లు కూడా మద్రాసుగోష్ఠిలో అన్నారు

ప్రైవేటు వ్యాపార రంగంలో ఇటీవల మాంద్యం ఎక్కువగా ఉన్నదని, ఈ మాంద్యంకూడా ఎలా తొలగించవచ్చునో అనేది కానెడుకొంటున్న మరొక ముఖ్య సమస్య అని కూడా ఆర్థిక మంత్రి అంటున్నారు.

బ్యాంకుల ద్వారా ప్రైవేటు రంగానికి ఇతోధిక సౌకర్యాలు కల్పించటం, ధరల అదుపు తోడ్పడే చర్యకాదుగదా, అందుకు పూర్తిగా విరుద్ధమైన చర్య. ఈ రెంటినీ ఒకే సమయంలో సాధించాలని ఆర్థిక మంత్రి అనుకుంటే, ఆయన పూర్తి వైఫల్యం పొందితీరుతాడు.

ధరల పెరుగుదలకు, ప్రైవేటు బ్యాంకింగ్ పరిశ్రమ వ్యాపారస్తులకిస్తున్న రుణసౌకర్యాలకు అవినాభావ సంబంధమున్నది. దొంగ మార్కెట్లో ఏటా 200 కోట్లు ధనం చలామణిలోకి ప్రవేశిస్తున్నదంటే బ్యాంకింగ్ పరిశ్రమ, ప్రైవేటు పెట్టుబడిదార్ల లాలూచీవల్లనే అది జరుగుతున్నది.

రిజర్వుబ్యాంకుఎన్ని ఆంక్షలు విధించినా కాతరుపేయక ప్రైవేటు బ్యాంకులు ధాన్య వ్యాపారస్తులకు పెద్దఎత్తున రుణాలిస్తూనే ఉన్నాయి ఈ రుణాలివ్వటంలోనూ అనేక మోసాలు జరుగుతున్నాయి.

గోదాములలో ఉండే సరుకు ఒకటి కాగా మరొక సరుకే దొరుకుతున్నట్లు నమోదుచేయించి, వ్యాపారస్తులు బ్యాంకులవద్ద రుణాలు పొందుతున్నారు. ఆహార పదార్థులు మాత్రమేగాక, వినిమయ వస్తువుల ధరలు పెరిగటానికికూడా బ్యాంకు లిచ్చే రుణాలే ప్రధాన కారణం.

బ్యాంకింగ్ పరిశ్రమ ఆర్థిక విధానంలో నిర్వహించే పాత్ర ఏదో ఆర్థిక మంత్రికి తెలియనిదికాదు పనిచేశంలోనేగాక, అన్ని దేశాలలోనూ, ప్రైవేటు బ్యాంకింగ్ పరిశ్రమ, ధరల తంత్రాలు యత్నాన్ని భగ్నం చేస్తూనే ఉంది. కనుకనే సోషలిజంతమ లక్ష్యమని ప్రకటించుకున్న, బర్మా, ఐక్య అరబ్ రిపబ్లిక్, ఇండోనేషియావంటి పెక్కుదేశాలు బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేశాయి

భారత ప్రభుత్వంకూడా సోషలిజమే తనలక్ష్యమంటున్నది. తనకు సోషలిజంలో విశ్వాసమున్నదని ఆర్థికమంత్రి అంటున్నారు. బానా బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేయడంవంటి కనీసచర్యకు కూడా భారత ప్రభుత్వం వెనకాడుతున్నది.

ప్రైవేటు పెట్టుబడిదారులు తమకు కేటాయించిన పరిశ్రమలను స్థాపించటంలో విఫలమైనారని, మూడో ప్రణాళికా లక్ష్యాలు నెరవేరకపోవటానికి ఇదొక ప్రధాన కారణమని ప్రణాళికా సంఘమే ఇటీవల ప్రకటించింది

కాని ఆర్థికమంత్రి కృష్ణమాచారి, ప్రైవేటు రంగంలోని మాంద్యాన్ని తొలగించే పేరుతో వారికి మరి కొన్ని సౌకర్యా లివ్వాలంటున్నారు

ప్రైవేటుబ్యాంకింగ్ పరిశ్రమను ప్రైవేటు పెట్టుబడిదారుల కార్యకలాపాలను అదుపులో పెట్టటానికి బదులు, వారికి ఇతోధిక సౌకర్యాలు కలిగించటానికి ఆర్థికమంత్రి యత్నిస్తున్నారు.

ఒకవైపున ఈ విధానం అవలంబిస్తూ, ధరలను అదుపులో పెట్టటమే తన లక్ష్యమని ఆర్థికమంత్రి ప్రకటించుకుంటే ఆ మాటలకు ఎలా విలువ ఇవ్వగలము? అసలు ధరలను అదుపులో పెట్టాలని ప్రభుత్వం నిజంగా వాంఛిస్తున్నదా అనే సందేహం కలగటంలోనూ ఆశ్చర్యం లేదు.

ధనికవర్గాల పన్నుల ఎగవేత ఇంత విస్తారంగా జరుగుతున్నపుడు ఆఎగవేతను నిరోధించటానికి కనీస చర్యలనుసైతం ప్రభుత్వం ఎందుకు తీసుకోరాదు?

పేదప్రజల కొంపాగోడూకూడా చేలంపేసి, పన్నులతనూళ్ళతో జర్జరీకృతి పడ్డకు లవలంబించే ప్రభుత్వం, ధనికవర్గాలపట్ల ఇంతటి మెతకదనాన్ని, అశక్తతను, పక్షపాతాన్ని ఎందుకు ప్రదర్శించాలి?

కనుక కేంద్ర ప్రభుత్వమూ, ఆర్థిక మంత్రి ధరలను అదుపులో పెట్టాలని చిత్తశుద్ధితో వాంఛిస్తున్నట్లయితే, బ్యాంకింగ్ పరిశ్రమను జాతీయం చేయటం అందుకు ప్రథమ చర్య.

ఈ చర్యను తీసుకోకుండా, దొంకతిరుగుడు వాదనలను, మార్గాలను ఎన్నిటిని అనుసరించినా ప్రయోజనం శూన్యం.

పోలీసులను నెట్టేసి, స్త్రీ శవం దహనం

హత్యాచారులనే అనుమానం మీద 12 మంది అరెస్టు

మునగాల, అక్టోబరు 20

మునగాల పరగణా జగన్నాథపురం నివాసి ఘాస్టామి అయిన శ్రీ కొల్లు కోటయ్య కొడుకు శ్రీ ఆదినారాయణ అనేవారి భార్య సంగాన్యం ఎండ్రిన్ త్రాగి ఆత్మహత్య చేసుకొన్నట్లు ఈ నెల 18 వ తేదీన పోలీసు స్టేషనుకు రిపోర్టు యిచ్చారు.

ఆ రిపోర్టు ఆదుకొని మునగాల స్టేషన్ హెడ్ కాన్స్టేబుల్ వచ్చి శవపంచాయతీ జరిపి, పోస్టు మార్టంకు హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళాలన్నారు

కాని, కోటయ్య కుటుంబానికి అది ఇష్టం కాలేదు కోటయ్య కొడుకులలో ఒకరయిన ఆనంతరామలక్ష్మయ్య హెడ్‌కాన్స్టేబుల్ చేతిలోని పంచాయతీ రిపోర్టు చించివేసినట్లు తెలుస్తున్నది. ఆ కుటుంబవారంతా పోలీసులను త్రోసివేసి శవాన్ని దహనం చేసేశారని తెలుస్తుంది.

పోలీసులు ఇప్పటికి 12 మందిని అరెస్టు చేశారు ఈ దౌర్జన్యంలో ప్రముఖ పాత్ర వహించిన అయిదుగురు ముద్దాయిలు పరారీలో వున్నారు (వి. వి.)

'రిజర్వేషన్ లేదు'

అ. భా. శాంతి మహాసభ ప్రతినిధులకు సూచన

నిడదవోలు, అక్టోబరు 22

అమృతసర్‌లో జరుగనున్న అఖిలభారత శాంతిమహాసభకు తగినంతమంది ప్రతినిధులు వద్ద నుంచి జనరల్ రాకపోవుటచే రిజర్వేషను చేయుటకు సాధ్యపడలేదు. కాన ప్రతినిధులు ఎవరి ఏర్పాట్లు వారు చేసుకొని రాగోరుతున్నామని శాంతి కాముకులు సాధ్యమైనంతమంది ప్రతినిధులుగా వచ్చి మహాసభను జయప్రదము చేయాలని ఆంధ్రప్రదేశ్ శాంతి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వి. వి. రాజు ప్రకటిస్తున్నారు.

"కామన్ మార్కెట్‌లో చేరనిమ్మని బ్రిటన్ ప్రాధేయపడదు"

లార్డ్‌హోం ప్రకటన

లండన్, అక్టోబరు 21

యూరోపియన్ కామన్ మార్కెట్‌లో తమకు ప్రవేశ మివ్వాలని తిరిగి బ్రిటన్ అభ్యర్థించబోదని బ్రిటిష్ నూతన ప్రధాని లార్డ్ హోమ్ నేడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో అన్నారు.

అలాంటి అభ్యర్థనవల్ల లాభంలేదని ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రధానికి నెహ్రూ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21

నూతన బ్రిటిష్ ప్రధానమంత్రి హోమును అభినందించుతూ ప్రధాని నెహ్రూ తన సందేశాన్ని పంపించారు.

మీరు ప్రధాన మంత్రి కావడంతో మన ఉభయ దేశాలమధ్య స్నేహ సంబంధాలు మరింత హెచ్చుకాగలవనీ, ప్రపంచశాంతికి ఉభయదేశాలు తమ ఇతోధిక కృషి చేయడానికి మరిన్ని అవకాశాలు ఏర్పడగలవనే ఆశాభావాన్ని శ్రీ నెహ్రూ తన సందేశంలో వెల్లడించారు.

మూడోమంత్రి. ప్రముఖ ప్రతిపక్ష నాయకుడు మీర్ గులాం అలీ తాల్పూర్ గుండెపోటువల్ల నిన్న టాండో ఆదమోర్ మరణించారు.

ఆసియాలోకల్లా పెద్దదైన భాక్రానంగల్ డామ్ 764 అడుగుల ఎత్తునఉండే ఈ డాము, 36 లక్షల ఎకరాల భూమిని సస్యశామలం చేస్తుంది.

ఎగువకాల్వ ఆయకట్టు దార్ల సమావేశం

ప్రతిపంట పెంచేందుకై ఆదోనిలో ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

హైద్రాబాద్, అక్టోబరు 22

తుంగభద్ర ఎగువ కాల్వక్రింద గల నల్లరేగడి భూములలో ప్రతి పండించే రైతులు ఎదుర్కొనే సమస్యలను గురించి పరిశీలించేందుకు కర్నూలు జిల్లాలోని ఆదోనిలో మహాసభ ఏర్పాటు చేయబడుతుందని ఇరిగేషన్ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి నేడిక్కడ అన్నారు తుంగభద్ర ఎగువ కాల్వక్రింద భూములలో చాలా వాటిని నీటితో మెట్టపంటలు పండించే ప్రాంతాలుగా మార్చవలసి వుంది ఈ ప్రాంతంలో ప్రతి పండించే రైతులు, ఈ భూములకు నీళ్లు పెడితే దెబ్బతింటాయని భయపడుతున్నారని మంత్రి చెప్పారు.

నీరుపెట్టి ప్రతి పండించినట్లయితే, అలా పండించే రకం ప్రతి ఎకరానికి 2500 రూపాయల దిగుబడి వుత్పత్తిఅవుతుంది. అందువల్ల రైతులలో వున్న భయాన్ని పోగొట్టి నీళ్లపెట్టి ప్రతిని పండించేందుకు రైతులను సుముఖులుగా చేయవలసిందని ఇందుకు రెండు కారణాలున్నాయి. నీరు పెట్టి పండించే త్రోత్తరకం ప్రతి పొదుగుపసుల ప్రతిగా వుంటుంది. పొదుగు పసులప్రతి ప్రస్తుతం మనం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నాం.

దీనివల్ల 2000 రూపాయల విలువగల ప్రతి దిగుబడి అవుతుంది ఖర్చులు 500 600 వరకే వుంటాయి ఈ మహాసభకు ఇరిగేషన్ శాఖ యింజనీర్లు, వ్యవసాయ నిపుణులు, రెవిన్యూ బోర్డు సభ్యులూ హాజరవుతారు. కె. సి. కెనాల్ క్రింద ఈసమస్యలేదు ఇరిగేషన్ సౌకర్యాన్ని ఉపయోగించుకొని వారు మిర్చివంటి పెట్టుపైట్లు వేస్తున్నారు అని అన్నారు

కర్నూలు పర్యటన

ఈనెలాఖరులోగా జరుగబోయే కె. సి. కెనాల్ ఆయకట్టుదార్ల మహాసభలో పాల్గొనేందుకు తాను కర్నూలు వెళ్తానని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు ఈ సంవత్సరం రెండవపంటకు నీటిసప్లయిని ఆపుచేసేందుకుగల అవకాశాలను పరిశీలించేందుకు తాను అక్కడికి వెళ్లుతున్నానని తెలియజేశారు. రెండవ పంటను గనుక ఈ సంవత్సరానికి నీరు ఆపుజేస్తే ఆ కాల్వపై ఇంకా వూర్తికావలసిన బ్రిడ్జిలు, కాడ్ వేలు నిర్మాణం పూర్తిఅవుతుందని అన్నారు మిగిలిన పనులకు ఇంకా 40 లక్షల రూపాయలు బడ్జెట్‌పెట్టవలసి వుంటుందని అన్నారు. కాని ఈ సంవత్సరం అలస్యంగా వర్షాలమూలంగా పంటలు దెబ్బ తిన్నందున రెండవ పంటకు కూడా నీళ్ళు వదలాలని రైతులుకోరుతున్నట్లు కన్పిస్తున్నదని చెప్పారు నిజంగా పంటలు దెబ్బ తిన్నట్లు తాను భావిస్తే ఇంతకు ముందు యిచ్చిన ఆర్డరును ఉపసంహరించి రెండవ పంటను నీటిని వదులు తామని అన్నారు.

దక్షిణాది విద్యుత్ గ్రిడ్

దక్షిణాది విద్యుత్‌గ్రిడ్ ఏర్పాటు కావడానికి రాష్ట్రప్రభుత్వం సుముఖమేనని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు గ్రిడ్ ఏర్పాటువివరమై కెంగుటూరులో జరిగే దక్షిణాది రాష్ట్రాల మహాసభలో పాల్గొనేందుకు తానెల 21 వ తేదీన శ్రీ సుబ్బారెడ్డి కెంగుటూరు వెళుతున్నారు గ్రిడ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అంగీకరించిందనీ, రాష్ట్రాలపరా ఒకే గ్రిడ్ క్రింద ఉండటానికి కేంద్రంకూడా అంగీకరించిందని అన్నారు దీనివల్ల రాష్ట్రానికి లాభమేనని, ఆ యా రాష్ట్రాలు యిన్న పథకాలను పూర్తియయిందా మూంబెట్టి గ్రిడ్ ఏర్పాటుకు పూనుకోవడం ఎంతమంచి పనిదనేది సమస్య అని అన్నారు

కడప, మార్చిలో ఎత్తకాలు ఇంకా పూర్తి కావలసివుందని చెప్పారు.

మద్రాసునుండి విద్యుత్ సప్లై

మద్రాసుప్రభుత్వం 10 మెగావాట్ల విద్యుత్ శక్తిని మనకు సప్లయి చేయడానికి అంగీకరించింది. అయితే, విద్యుత్‌కు వత్తిడితక్కువ వున్న గంటల్లో సప్లయి చేస్తా నన్నది. మనం కూడా బాగాబ వత్తిడివుండే గంటలలోనే కొరతను ఎదుర్కొంటున్నాం. ఈవిషయాన్ని కెంగుటూరు మహాసభకు వచ్చే మద్రాసు ప్రతినిధితో చర్చించాలి.

మధ్యపెన్న ప్రాజెక్టు

మధ్యపెన్న ప్రాజెక్టుక్రింద ఈ సంవత్సరం 5 వేల ఎకరాలకు వచ్చే సంవత్సరం ఆడసంగా కరవి. ఎత్తమ కాల్వలక్రింద 35,000 ఎకరాలకు నీరు సప్లయి చేయగలం. డామ్ ఎత్తు 101 అడుగు ఇప్పటికి 50 అడుగుల ఎత్తువరకూ పూర్తియింది. ఆయకట్టుక్రింద అనుకున్న ప్రకారం నీటిని అందింద గట్టిగా విద్యుత్ ఉత్పత్తి విషయంలో మూడవ ప్రణాళిక లక్ష్యాలను నెరవేర్చగలమా అన్నదే సందేహం, కానీచ్చే నిధులను మరో 19 కోట్ల మేరకూ అదనంగా పెంచకానని కేంద్రం ఇంతకుముందు చెప్పినా, కాలాగాందిన సమాచారాన్నిబట్టి ఈ అదనపు సహాయాన్ని కేంద్రం ఇవ్వగలి ఎర్రిదేలు కన వచ్చటంలేదు దీనివల్ల మన ఆర్థిక వనరులు 20 కోట్లవరకూ తగ్గి, కొత్తగూడెం, ఎగువ సీరు, రామగుండం పథకాల పని మందగించవచ్చును 200 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల రామగుండం పథకానికి కేంద్రం అనుమతి లభించటంవల్ల, కొత్తగూడెం, మిగతా ప్రాజెక్టులు కొంచెం ఆలస్యం కావచ్చు ఇనా కొంతవరకు పూడ్చుకోవచ్చుననే నా విశ్వాసం రామగుండం ఎతకం 500 మెగావాట్ల ఉత్పత్తి శక్తిగలదిగా వుండాలని రాష్ట్రప్రభుత్వం మొదట్లో భావించింది ఇప్పుడు 20 కోట్ల నిధి కొరత వున్నందున ఆ ఎతకాన్ని అవుచేయాలనేది సమస్యగా తయారయ్యింది. ఈ విషయంలో రాష్ట్రమంత్రివర్గం యొక్క, ముఖ్యమంత్రియొక్క సలహాను తీసుకుంటాను కొత్తగూడెం ఎతకాన్నిచ్చుటు కొనసాగిస్తే చేతిలోవున్న ధనమంతా దానికే ఎరిపోవుంది ఎతంగా మిగతా ప్రాజెక్టులుకూడా పతాలంలో వూర్తిగావు.

నదీజలాల బోర్డులు

నదీ జలాల బోర్డుల విషయాన్ని ప్రస్తావించి వివిధ రాష్ట్రాలమధ్య నదీజలాల కేటాయింపు పూర్తయిన తరువాతనే బోర్డులనని ప్రారంభం అవుతుందన్నారు. జలాల కేటాయింపు పూర్తయిన తర్వాత, వివిధ రాష్ట్రాలకు సక్రమంగా ఆ నీరు, సకాలంలో, అందుకున్నదీ లేనిదీ చూడటమే బోర్డుల పని అని చెప్పారు ఆయనింకా యిలా అన్నారు:

నదీజలాల కేటాయింపు విషయంలో నదీజలాల బోర్డుల ప్రమేయం ఏమీలేదు, బోర్డు దాన్యతల్లో కార్యనిర్వహణే నదీజలాల కేటాయింపు విషయంలో స్థిరత్వం చేయవలసింది. వివిధ రాష్ట్రప్రభుత్వాలు ఒకరితోరొకరు సంప్రతింపులు జరిపిన తర్వాత, కేంద్రంలో చర్చలు జరిపిన తర్వాత మాత్రమే.

నాగార్జునసాగర్ కుడికాల్వ ద్వారా 1966 నాటికి 3 లేక నాలుగు లక్షల ఎకరాలకు నీరు సప్లయి చేయటం సాధ్యమవుతుంది 1966 నాటికి డామ్ ఎత్తు బాగా పెరుగకపోయినా, ఒక లక్ష ఎకరాలకు కావలసిన నీరు అవ్వ అవుతుంది లక్ష ఎకరాలకు సరిపడే నీరు పున్నా నాలు లక్షల ఎకరాలకు వదలాలనేది నా ఉద్దేశం, నీరు దగ్గరకు వస్తుంటే రైతులు తొందరపడి ఇరిగేషన్ కవసంయిందువ పనులన్నింటినీ పూర్తి చేస్తారు పలింగా ప్రాజెక్టు వార్తయ్యేటప్పటికి ఆయకట్టు అంతటికి నీరు సప్లయి అవుతుంది. (సి. వి.)

అభివృద్ధి నిరోధక బిల్లును కేరళ ప్రజలపై రుద్దే కుట్ర

కేరళ భూసంస్కరణల బిల్లుపై కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి తీవ్ర ఖండన

న్యూఢిల్లీ అక్టోబరు 22

నూటికి నూరుపాళ్ళు అభివృద్ధినిరోధకమైన నూతన భూసంస్కరణల బిల్లును ప్రజలపై రుద్దడానికి కేరళ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తన తీవ్ర అసమ్మతిని తెలియజేస్తూ ఇటీవలనే ఇక్కడ సమావేశమై ఒక తీర్మానం చేసింది.

ఈ తీర్మాన సారాంశాన్ని క్లుప్తంగా యింతకుముందే యిచ్చాం. యిప్పుడు తీర్మానంపూర్తిపాఠాన్ని యిస్తున్నాం [సం.]

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం 1957 డిసెంబరులో కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లును ప్రవేశపెట్టింది దానికి రాష్ట్రంలో అత్యంత మెజారిటీ రైతాంగం హర్షామోదాలను తెలిపింది. రైతు ప్రయోజనాలను సంబంధించిన అభ్యుదయకరమైన శాసనంగా అందరూ శ్లాఘించారు

కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టం ద్వితీయ కంబదర్శ ప్రణాళికలో ప్లానింగ్ కమీషన్ భూసంస్కరణలపై చేసిన సూత్రాలకు పూర్తిగా అనుగుణ్యంగా వుంది కేంద్ర ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ ల ఆమోదం పొందిన తరువాతనే కేరళ ప్రభుత్వం ఆ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టింది. రాష్ట్ర శాసనసభలో ఆ బిల్లుపై కూలంకషంగా చర్చ జరిగింది చర్చల అనంతరం సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించబడింది. సెలక్టు కమిటీ రాష్ట్రమంతా తిరిగి బిల్లులోని వివిధ క్లాజులపై సాక్ష్యాలను సేకరించింది మళ్ళీ తిరిగి బిల్లును శాసనసభలో చర్చించి చట్టంగా ఆమోదించారు ఇంతటి వివరమైన సన్నాహాలతో, వివరమైన చర్చలు జరిగిన తరువాత చివరికి బిల్లును 1959 జూన్‌లో చట్టంగా ఆమోదించడమైనది

బిల్లు శాసనసభలో ఆమోదించబడిన తరువాత కూడా అభివృద్ధి నిరోధక భూస్వామ్య వర్గాలవారు దానిని రూపుమాపడానికి తమ శక్తి కొలదీ ప్రయత్నాలు చేశారు. శాసనసభలో మోర్ముద్ర వేయవలదని కెప్టన్ దాసికి రాష్ట్రపతి వద్దకు అనేక ప్రతినిధివర్గాలు ఢిల్లీకి వెళ్లాయి రాష్ట్రపతి బిల్లులోని వివిధ క్లాజులను పూర్తిగా పరిశీలించి, గ్రామీణ రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధమైన కొన్ని సవరణలను ఆ బిల్లులో చేయవలసిందిగా ఆదేశమిస్తూ నూతనంగా ఎన్ను కోబడిన శాసన సభకు పంపించారు. రాష్ట్ర శాసనసభ మరల అబిల్లుపై చర్చజరిపింది. చివరికి 1960 అక్టోబరులో దానిని రాష్ట్రపతి మాచించిన సవరణలతో ఆమోదించింది. దానిపై రాష్ట్రపతి ఆ మోదముద్రవేసి 1961 ఫిబ్రవరిలో మంత్రి చట్టంగా అమలులోనికి వచ్చింది.

హడావుడిగా, చేసినా బిల్లు కాదు

అందువలన కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లు ఏదో హడావుడిగానూ, పాక్షిక దృష్టితో చేసినదే కాదని స్పష్టమవుతోంది ఆ బిల్లు రెండు శాసనసభలచేత క్షుంకషంగా చర్చింపబడిన బిల్లు. కమ్యూనిస్టు మంత్రివర్గానికి-దాని తరువాత వచ్చిన మంత్రివర్గానికి, ఆరెండింటికి ఈ బిల్లును రూపొందించడంలో భాగం వుంది అంతేకాదు; దానికి కేంద్ర ప్రభుత్వ, ప్లానింగ్ కమిషన్ ల ఆమోదాలుకూడా వున్నాయి భారత దేశం మొత్తంమీదనే ఈ విధంగా ఏ యితర శాసనానికి యింత ఎక్కువ పరిశీలన, ఇంతటి హెచ్చు తర్చు, యింతటి సంపూర్ణమైన ఆమోదం లేదు.

దానికి ఇంత చరిత్ర వున్నప్పటికీ ప్రస్తుత కేరళ కాంగ్రెసు మంత్రివర్గం దానిని పాతిపెట్టి దాని స్థానంలో కొత్త శాసనాన్ని తీసుకొని రాదలచింది.

వారు తీసుకొన్న చర్య మీ మాత్రం సమర్థనీయమైనది కాదు గాబట్టి, ఆ చట్టంలోని కొన్ని అంశాలు రాజ్యాంగ విరుద్ధమంటూ కేరళ హైకోర్టు, సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పులచ్చిన్నాయి తాము తప్పనిసరిగా కొత్త శాసనాన్ని తీసుకొని రాకతలసి వచ్చిందని సాకులు చెప్పుకుంటున్నారు. కేంద్రప్రభుత్వం 17 వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొని వచ్చి, కేరళ వ్యవసాయ సంబంధాల బిల్లును రాజ్యాంగం తొమ్మిదవ షెడూల్లో చేర్చదలచింది. ఈ విధంగా సుప్రీంకోర్టు తీర్పులో ఉదహరించబడిన లీగల్ అభ్యంతరాలను అధిగమించదలచింది. పరిస్థితి యిలా ఉన్నప్పటికీ కేరళ ప్రభుత్వం తన నూతన భూసంస్కరణలచట్టాన్ని తేవాలనే మొండిపట్టు పట్టుకోంది.

భూస్వాములకు ఉపయోగపడే ఉద్దేశ్యం

17 వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నప్పటికీ వ్యవసాయ సంబంధాల చట్టం స్థానానే తన నూతనబిల్లును తీసుకొని రావాలని కేరళ ప్రభుత్వం ఎట్టుపట్టడమంటే కొలిదార్లకు పాత చట్టంవలన కలిగే సదుపాయాలను తొలగించి భూస్వాములకు, పెట్టుబడిదారీ వ్యవసాయదార్ల ప్రయోజనాలను సహాయపడటమే వారి ఉద్దేశ్యమైనట్లు స్పష్టమవుతున్నది.

క్రొత్తగా కాంగ్రెసు ప్రభుత్వం తీసుకొని వచ్చిన భూసంస్కరణల బిల్లు పూర్తిగా అభివృద్ధినిరోధకమైనది. అనేక దశాబ్దాలుగా వీరోచిత పోరాటాలనుసాగించి కేరళరైతాంగం సంపాదించుకొన్న జీరాయితీ హక్కు, న్యాయమైన కౌలురేటు, భూమినికొను కొన్నేహక్కు మొదలుగాగల సౌకర్యాలను పోగొట్టడానికి ఇలా చేస్తున్నారు. ఈ కొత్తబిల్లు చట్టమైతే జరుగబోయే పరిణామాలు యివి;

ఒకటి: అనేక సాకులతో కొలిదార్లను భూములనుండి పెద్ద ఎత్తున తొలగించడానికి భూస్వాములకు అవకాశాలు ఏర్పడతాయి.

రెండు: భూస్వాములు కౌలురేటును సూటికి నూరుపాళ్ళు పెంచడానికి అవకాశం వుంటుంది.

మూడు: కుడికీదస్కారులను కామిస్కరు నివారించుతున్న పాకలనుండి తొలగించడం

నాలుగు: నీరింగనను కేవలం ఒకపాత్రుగా పుంచేటట్లు నిర్బంధించడం.

ఐక్యంగా పోరాటసన్నాహాలు

ఈ నూతన బిల్లు అన్నదే ప్రజల్లోనూ, రైతాంగంలోనూ విపరీతమైన అసంతృప్తిని తెచ్చిపెట్టింది. తమ ప్రయోజనాలను కాపాడుకునేందుకు వారు పోరాటాలకు సన్నద్ధమవుతున్నారు. కమ్యూనిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీలు ఉమ్మడిగా పోరాటాన్ని కొనసాగించడానికి నిర్ణయించుకున్నాయి, ఈ ఐక్య పోరాట సంపటనలో ఏ యస్. పి. చేరకపోయినప్పటికీ, ఈ కొత్త బిల్లుపట్ల తన తీవ్ర వ్యతిరేకతను వ్యక్తంచేసి వుంది అనేక కిసాన్ సంఘాలు ఈ బిల్లుకు వ్యతిరేకంగా వస్తున్నాయి. ఈ నూతన బిల్లులోని కొన్ని అంశాలకు వ్యతిరేకంగా కొంత మంది కాంగ్రెసువారుకూడా అసమ్మతిని తెలియజేసారు వారిలో చాలామంది ఉమ్మడిగానూ, వేరుగాను ఈ బిల్లుకు వ్యతిరేకంగా ప్లానింగ్ కమిషన్‌కు మెమొరాండాలను సమర్పించారు.

ఈ అవరి నిముషంలోనైనా తమ కొత్త బిల్లువల్ల అన్ని వైపులనుండి వచ్చిన వ్యతిరేకతను గుర్తించి, కేరళ ప్రభుత్వం వెనకడుగు వేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి కోరుతోంది. పాత వ్యవసాయి సంబంధాల చట్టాన్నే తీసుకొని, దానిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేటట్లు కృషిచేయాలని కోరుతున్నాం.

ఈబిల్లును ఉపసంహరించుకొని కేరళ కృత సాయసంబంధాల చట్టాన్ని పునరుద్ధరించడానికి కేరళ ప్రభుత్వంపై వొత్తిడితెచ్చే ఈ మహత్తర పోరాటంలో ఐక్యం కావలసిందిగా అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంస్థలను, కాంగ్రెసుతోకూడా సహా ప్రజాతంత్రవాదు లందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం

కేంద్రప్రభుత్వం బాధ్యత

17 వ రాజ్యాంగ సవరణ బిల్లును ఒకవైపున తమ ఎజెండాలో వుంచుకొంటే మరోవైపున రైతాంగ వ్యతిరేకమైన నూతన బిల్లును తయారుచేసి శాసనం చేయడానికి పూనుకుంటే సాగిబొమ్మని కేరళ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చిన విషయాన్ని కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి గుర్తించుకోంది. 17 వ రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటు ముందుకు వచ్చే ముందుగానే ఈకొత్త బిల్లును శాసనం చేయించాలనే కుట్ర వున్నదని సమ్మదానికి పూర్తి అవకాశాలున్నాయి, కేరళ ప్రభుత్వం నూతన బిల్లును అనుమతి నివ్వడంద్వారా భూస్వాములకు, యితర స్వార్థపరవర్గాలకు తొంగిపోయింది, భూసంస్కరణల సమస్యపై కాను ప్రకటించుకొన్న కార్యక్రమానికి ద్రోహంచేసింది. ఈ కొత్తబిల్లును ఉపసంహరించుకొని ఇంక ఎలాంటిశాస్యం లేకుండా కేరళ వ్యవసాయ సంబంధాల చట్టాన్ని అమలుజరపవలసిందిగా కేరళ ప్రభుత్వానికి ఆదేశించవలసిందిగా పార్టీ జాతీయసమితి కోరుతోంది.

తమ పోరాటంకోసం కేరళ రైతాంగం సాగించుతున్న వీరోచిత పోరాటానికి తన పూర్తి సహకారం వుండగలదని కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి స్పష్టం చేస్తున్నది.

కేరళ భూసంస్కరణల బిల్లుపై పార్టీ అభిప్రాయాన్ని వెల్లడించడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని నియమించవలసిందిగా కేంద్ర కార్యవర్గాన్ని జాతీయసమితి ఆదేశించుతోంది.

డిటెన్యూల విడుదలకోసం ఎడతెగని ప్రజాందోళన

కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి పిలుపు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకోసం ఎడతెగని ప్రజాందోళనను కొనసాగించాలనీ, ఇందుకు అన్ని వర్గాల ప్రజలను సమీకరించాలనీ పార్టీ కేంద్ర కార్యవ

కనగాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాపన

గుంటూరుజిల్లా కనగాలలో పట్టిపోలు పంచాయతీ సమితివారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పాలని తీర్మానించారు. కనగాల గ్రామస్థులు 10 వేల రూపాయిలు వసూలు చేసినందున, 2 ఎకరముల స్థలమును ఇచ్చుటకు ముందుకు వచ్చారు. విరాళాలు వసూలు చేయుటకు ఒక కమిటీ ఏర్పడి 15 రోజులలోనే 10 వేల రూపాయలను వసూలుచేసి ఇచ్చారు. ఈ కమిటీ అధ్యక్షులైన శ్రీ దొంపా వెంకటేశ్వర్లుగారు ఒక ఎకరము, 30 సెంట్లు స్థలాన్ని 500/ నగదును విరాళంగా ఇచ్చారు.

రేడియో

శుక్రవారం, అక్టోబరు 25
శక 1885 కార్తిక 3

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార వివిధ; 6-40 అం. వా; 6-45 భక్తిరంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా 7-15 గాంధిమార్గము; 7-30 దక్షిణ పాండురంగరాజా; 8-00 అం. వా; 8-15 దేశభక్తి గేయాలు; 8-30 క్లారినెట్; 9-00 సమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికులకు 1-00 వనితావాణి; 1-40 హిం. వా; 1-50 తె. వా, 2-00 సమాప్తి

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం వా, 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా; 7-15 (గ్రామస్థులకు; 7-30 ఊపకం; 7-45 సంగీత కచేరి. 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9 25 స్వర్ణజయంతి 9-30 భక్తిపాదన (రూపకము); 10-15 నాదస్వరం, 10-30 అం. వా; 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6-40 అం. వా; 6-45 భక్తిరంజని, త్యాగరాజ దేవికీర్తనలు 6.55 బుర్రా-ఇ-షెకీల్ 7-00 తె. వా. 7-15 గాంధీమార్గము, 7-30 వీణ 7-45 తుమ్రీ; 8 00 అం. వా 8-15 దేశభక్తి గేయాలు; 8-30 క్లారినెట్; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి 1-40 హిం. వా; 1-50 తె. వా, 2 00 హై ఎ వలె; 2-10 ఉ. వా; 2-30 హై ఎ వలె, 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాం వా, 6-15 ప్రస్తుతాంశం; 6-20 మరాటీ కోలటలు; 7-00 తె వా; 7-15 గాంధీపథ్ (ఉర్దూ). 7-30 రణభేరి మోగింది (రూపకం)' 7-45 కర్ణాటక సంగీత కచేరి, 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ వా, 9-30 రూపకం 10-00 అయిల్, 10-30 అం వా.10-35సమాప్తి.జనగణమన.

హైదరాబాద్ - బి

252 1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం

322 6 మీ (930 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3355 కిలోసై)

ఉదయం: 6.30 హై ఎ. వలె; 7.45 సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8.00 హై ఎ. వలె, 9-00 సమాప్తి.

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె, 2-00 కదంబం, 2-30 సమాప్తి.

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (రూపకం), 7.45 కర్ణాటక సంగీత కచేరి 8-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 8.25 విరామ సంగీతం; 8-30 రూపకం, 10-00 క్లారినెట్; 10-30 అం. వా; 10.35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 అం వా; 6-45 మంగళగానం; 7.00 తె. వా; 7-15 దుర్గాస్తోత్రం; వీణ వలెతి 7-30 నాదస్వరం; 8.00 అం. వా; 8-15 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
41 90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు కార్యక్రమం, 12-30 సమాప్తి

1-00 మాదన్‌గిగన్నీ (శ్రీ-తు) 1-30 అం వా, 1-40 గీతమంజరి. 1-50 తె వా 2-00 సమాప్తి.

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా 6-10 ప్రాంతీయ శెయిడిగీ, 6-10 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు రాజ్య వార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ మరుసటి (తమిళం) 6-30 మిరికొండాస్ ఆర్, రాతేశ్రీ, 7-00 తె. వా. 7-15 సంగీత మాలి 7-30 రూపకం, 7-45 సంధ్యావందనం త్రివేణీదాసు కర్ణాటక సంగీత కచేరి 8 55 వ. కాశంగ 9-00 అం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 ఆంగ్లప్రసంగం, 9-45 పాశ్చాత్య సంగీతం, 10-30 అం. వా, 10-35 సమాప్తి - జనగణమన.

ఉద్యోగుల వినిమయ సహకార సంఘాలు

కరువుభత్యం పెంపుకు అడ్డంకి కారాదని శ్రీ శ్రీరాములుగారి విజ్ఞప్తి

అనంతపురం, అక్టోబరు 21

ప్రభుత్వం, ఉద్యోగుల సహాయంకొరకు స్థాపించే వినిమయ సహకార సంఘాలు ఆ ఉద్యోగులకు కరువుభత్యం పెంచటానికి ఆటంకకారాదని ఆంధ్రప్రదేశ్ ఎన్ జి వోల సంఘాధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములుగారు అనంతపురంజిల్లా ఎన్ జి వో సంఘ వార్షికోత్సవంలో మాట్లాడుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ వార్షికోత్సవం రెవిన్యూక్లబ్ ఆవరణలో 17 న జరిగింది. శ్రీ ఎ. శ్రీరాములుగారు అధ్యక్షత వహించారు.

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు ప్రారంభోత్సవం చేశారు. ప్రజాసంఘం ఉపాధ్యక్షులు శ్రీ యస్. మహబూబ్ గారు పతాకావిష్కరణ చేశారు జిల్లా సంఘాధ్యక్షులు శ్రీ ప్రకాశరెడ్డిగారు స్వాగతమిచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తన ప్రారంభోపన్యాసంలో ఈ విధంగా చెప్పారు.

'వినిమయదారుల సహకార సంఘాలను విరివిగా స్థాపించాలనుకున్నాము. ఇప్పటికు నడుస్తుతున్న ఈ సంఘాలు జయప్రదంగా నిర్వహింపగలగితే, వాటినే ఇంకా అభివృద్ధి చేయగలిగితే కొంతవరకు పెరుగుతున్న ధరలను అరికట్టగలము కేంద్ర ప్రభుత్వం కూడా వీటిని కొన్నివేలను స్థాపించడానికి సిద్ధంగా వున్నట్లు తెలియజేశారు. వీటిపై 120 లక్షలు పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది మీరు ఈ పథకాన్ని జయప్రదంగా నిర్వహించండి.

ప్రభుత్వం పొదుపు చేయమనే లక్ష్యంతోనే అనంగా తన్ను కొన్ని పథ్యోగాలను తొలగించుతున్నాము. 10% తొలగించాలంటే అంతకంటే తక్కువగానే ప్రతి డిపార్టుమెంటులో తొలగించబడినారు. తొలగింపబడిన వారిని అవసరమైన చోట ఇనుమడుకోవలసి వెళ్ళామను.

'ఇండ్లు కట్టుకొనుటకు అప్పులనిమంలో యల్. ఐ. సి. వారు ప్రభుత్వం హామీ పై అప్పులిస్తున్నారు. మీరు ఒక స్కీము తయారు చేసినట్లైతే ఆలోచిస్తాము"

తర్వాత శ్రీరాములుగారు ఈ విధంగా మాట్లాడారు :

"స్టాఫ్ కాన్సిల్స్‌లో ప్రభుత్వ ప్రతినిధులను ఒప్పించలేకుండా ఉన్నాము. మంత్రులనైనా ఒప్పించ తప్పనిసేమోనాని మంత్రుల ప్రతినిధులను ఒప్పించడం చాలా కష్టంగానుంది.

వినిమయదారుల సహకార సంఘాలను కరువుతున్నాము. రెండు మాదేండ్లకుగాని వీటి ఎదిగాలు ఉయ్యలవడవు. అయితే ఒకటి మాత్రంచెబుతాను అరికేకిన వ్యాపారస్తులతో అసుపటం లేని మేము పోటీ పడటమంటే దుస్సహసమే. అధికార రిజర్వుబ్యాంకు వారు సీజనులో ధాన్య వ్యాపారస్తులకు ధాన్యం కొనుగోలు చేయడానికి ఇరవైఅయిదు కోట్లు రుణం అప్పుగా ఇస్తున్నారు. ఇందువల్ల వారితో మేము మార్కెట్టులో పోటీ ఎదగడం యెంత కష్టమో ఆలోచించి అయినా ఈ స్టోర్సు అనేవి మాకరువు తత్వం హెచ్చించవద్దండి. వీటి అభివృద్ధి పడకూడదని మనవి.

నుకొక విషయం సెక్రటేరియట్ ఉద్యోగస్తులసంఘమని, ఒకటిస్థాపించి మాకు వారిని దూరంచేసి, అధికంగా వారికి జీతాలు ఇస్తున్నారు. వారితోపాటు మాకు ఇవ్వమంటున్నాము, దానికి అనేక విధాలుగా సాకులు చెప్పుతున్నారు. విశాఖకి బ్రిటిషువారి హయాములో నిషేధించి పారించే పద్ధతితో విడదీసినారు. ఆ విధానాన్నే మన ప్రభుత్వం ఎట్టుకొని ప్రాతులాడడం సరికాదని విన్నవిస్తున్నాము.

ఒకవైపు రిస్ట్రక్చరింగ్‌లాగను, ఇంకా ఇతర రిపార్టుమెంటులో అనేక మంది విరిపెండ్ (తగ్గించి) చేస్తున్నారు ఒకవైపు కొన్ని సంవత్సరాలు అనుభవమున్న వారిని తగ్గించేస్తూ, మరొకవైపు కొత్తగా అదే శేషయను రిక్రూట్ చేసుకొనడం వింతగావుంది. అనుభవమున్న వారిని తగ్గించి కొత్తవారికి ఒకటి రెండేండ్లు ట్రెయినింగ్ ఇవ్వడం ప్రభుత్వానికి యెంతనష్టమో ఆలోచించండి."

జిల్లా కార్యదర్శి శ్రీ ఇసాక్‌గారు కందన సమర్పణ చేశారు

అభ్యుదయ కళాసమితివారు, నాలుగవ తరగతి ఉద్యోగస్తులు నాటికలు ప్రదర్శించారు.

ఈసారి వార్షికోత్సవానికి శ్రీ యస్. మహబూబ్‌గారి సంపాదకత్వమున వివిధ ఎస్. జి ఒ లతో రచనలచే ఒక పావలీర్ వెలువడ నేరాడు. (వి. వి)

సూజివీడులో దోభీఖానా ఏర్పాటుకు రజకుల విజ్ఞప్తి

సూజివీడు, అక్టోబరు 17

సూజివీడు పట్టణ రజకసంఘ సర్వ సభ్యుల సమావేశం శ్రీ చిక్కవరపు కోటయ్యగారి అధ్యక్షతను 8 వ తేదీన జరిగింది కార్యదర్శి శ్రీ జూరవంద నాగభూషణంగారు వివరిక విన్నారు. ప్రత్యేక ఆహ్వానమునై ప్రదేశ్ రజకసంఘ మాజీ అధ్యక్షులు శ్రీ వెనుమాక శ్రీరాములుగారు హాజరయ్యారు.

సంఘాయితీలో దోభీఖానాలు కట్టించు ఏర్పాట్లు గావించవలసినదిగను, పూటబాగులో దోభీఖానాలు కట్టించాలని దాకీచేయుచున్న పద్దులు వేయించాలని ఎంపాయితీల్లోనూ, ప్రభుత్వం వారి కోరుచూ తీర్మానించారు కార్యవర్గములో ఏర్పడిన జాబితాకు శ్రీ ముదిగొండ అంకాలు శ్రీ కైతాపల్లి సర్వయ్యగార్లను ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు.

ఉపాధ్యాయ పట్టభద్ర నియోజకవర్గాలలో ఓటర్లుగా చేరండి

రాయలసీమ టీచర్లకు శ్రీ రామకృష్ణయ్య విజ్ఞప్తి

నెల్లూరు, అక్టోబరు 21

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.

"ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గాల నుండి, నాలుగు స్థానాలకు 1964 లో ఎన్నికలు జరుగనున్నవి గతంలోవలెనాక యిప్పుడీ నియోజకవర్గాలు తిరిగి విభజింపబడినాయి. నెల్లూరు చిత్తూరుజిల్లాలు "రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం"గా కలిసి, అనంతపురం జిల్లాలు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం"గా క్రొత్త నియోజకవర్గాలు ఏర్పడినాయి, ఒక్కొక్క నియోజకవర్గానికి పట్టభద్రులస్థానం ఒకటి, ఉపాధ్యాయుల స్థానం ఒకటి చేరాయిందాడు 1964 లో ఇంగభోవు ఎన్నికలు క్రొత్త నియోజకవర్గ ప్రాతిపదికపై జరుగుతాయి. తిరిగి క్రొత్తగా ఓటర్లనిర్ణయం కావలసివస్తుంది. ఆ పని ఈ పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటర్లుగా చేరవలసినదిగా కోరుతూ, అయినా నియోజకవర్గపరిధిలో రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు వర్తకా ప్రకటన చేశారు. ఓటర్లుగా చేరుటకు అర్హులు గడువు 7-11-1963. కనుక మిత్రులు ఈ క్రింది సూచనలను దృష్టిలోనుంచుకొని దరఖాస్తు పారాలను వర్తకంగా శ్రద్ధచేసి గడువు తేదీకి ముందుగానే రిజిస్ట్రేషన్ ఆఫీసర్లకు చేరునట్లు ఎంపవలసినదిగా కోరుతున్నాను.

ముఖ్య సూచనలు

1. ఉపాధ్యాయ నియోజకవర్గం: (1) ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఓటరుగా చేరుటకు ఆ నియోజకవర్గ నివాసిగా వుండాలి (2) 1-11-63 నాటికి పూర్వం 6 సం॥ లలో (కంటిన్యూగా గాని, సదృశమత్య జాపేదిగాని క్వాలిఫైడ్‌గా గాని, ఆన్ క్వాలిఫైడ్‌గా గాని) టీచర్‌గ్రూప్యాయకు తక్కువగా విద్యా సంస్థలో 3 సం. బు టీచరు నర్సీను కలిగి యుండాలి. (అన్ని కాలేజీలు, హైస్కూల్సు, మిడిల్‌స్కూల్సు, ట్రైనింగ్‌సెమినరీస్కూల్సు; పోస్టుబేసిక్, సీనియర్ బేసిక్ స్కూల్సు పాలిటెక్నిక్స్ ఇండస్ట్రియల్‌స్కూల్సు వగైరాలలో)

3 19 నెం. దరఖాస్తుఫారంతో నర్సీను విషయమై ప్రధానోపాధ్యాయిని స్టేటుమెంటును జతపర్చాలి, దరఖాస్తుఫారం పంపుటకి టీచరు ఎవరో లేనిచో, అతను చివరిలో పనిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుని స్టేట్ మెంటును తీసివంపాలి.

4 టీచరు నర్సీను రిజిష్టర్‌లేని పక్షంలో అయనమంది నర్సీను స్టేటుమెంటు పుచ్చుకొని, దాని ఆధారంగా ప్రధానోపాధ్యాయుడు నర్సీ పేటు యివ్వవచ్చును.

పట్టభద్రుల నియోజకవర్గం

1. ఎట్టభద్రుల నియోజకవర్గంలోనోటరుగా చేరుటకు అర్హుత నివాసమైయుండాలి

2. 1-1-63 నాటికి పూర్వం డిగ్రీలేక తత్తుల్యమైన పరీక్ష ప్యాసై మూడు సంవత్సరాలై యుండాలి

3 డిగ్రి, డిప్లోమాల విశ్వవిద్యాలయ 18 నెం. దరఖాస్తుఫారంతో జతపరచవలెను ఇదివరకే ఓటరుగా చేరియున్నచో దాని నెంబరు వగైరా దరఖాస్తుఫారంలో పేర్కొనాలి.

గమనిక: 1. అప్పుదరఖాస్తుఫారాలు కలెక్టరు, తాలూకాఫీసుల్లో లభించును జరీదు 10 నే. పై. ప్రాం. పైపు, పైస్టోస్టుఖర్చు హామీలు కూడా వాడవచ్చును.

2 నెల్లూరు, చిత్తూరుజిల్లాల ఉపాధ్యాయులు తమ దరఖాస్తుఫారాలను "ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, రాయలసీమ పట్టభద్ర ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గం కలెక్టరు కార్యాలయం, నెల్లూరు" ఎడ్రస్సుకు పంపాలి. కడప, కర్నూలు, అనంతపురంవారు కర్నూలుకు పంపాలి

మీ తేమైనా సందేహాలు కలిగితే తమ ఆఫీసుకు వ్రాసి సమాధాన సహకారాలను పొందండి"

అసకాపల్లి కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవం

అసకాపల్లి, అక్టోబరు 1

ఈనెల 13 వ తేదీన అసకాపల్లి కల్చరల్ అసోసియేషన్ దశమ వార్షిక ఉత్సవం సందర్భంగా స్వతంత్ర భారతదేశ రాజకీయ స్థితిమీద గోష్ఠి జరిగింది. ఆంధ్రవిశ్వవిద్యాలయ రాజకీయ శాస్త్ర ప్రధానాధ్యాపకులు శ్రీ ఆర్ వి ఆర్ శేషగిరిరావు ఎం ఏ, ఎల్ ఎల్ బి (లండన్), విజయనగరం కాలేజి రాజకీయశాస్త్ర ప్రధానాధ్యాయులు శ్రీ వి లింగమూర్తి ఎం ఏ, ఆంధ్ర విశ్వవిద్యాలయ రాజకీయాధ్యాయులు శ్రీ కె. వెంకటేశ్వర్లు ఎం ఏ. అసకాపల్లి కాలేజి ఇంగ్లీషు లెక్చరరు శ్రీ జి శ్రీ రామమూర్తిగార్లు గోష్ఠిలో పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా పీర్లపల్లి పేట యువజన జరగంచు సమావేశం అక్టోబరు 15 న డాక్టర్ ఎస్ కాలప్పగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ వి అత్యయ్య గారు అధ్యక్షులుగా మూడవ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

విశాఖ రోటరీ క్లబ్‌లో రఘురామయ్య ప్రసంగం

విశాఖ, అక్టోబరు 21

కేంద్ర రక్షణ ఉత్పత్తి కార్యాలయంత్రి శ్రీ కొత్త రఘురామయ్య 15 వ తేదీన స్థానిక రోటరీ క్లబ్‌లో "రక్షణ - రక్షణ ఉత్పత్తి" అనే అంశంపై ప్రసంగించారు. రోటరీ అధ్యక్షులు శ్రీ జి యస్ కె. అయ్యా అధ్యక్షత వహించారు.

ఆ పుడయం రక్షణ మంత్రిత్వశాఖ క్రింద నున్న యిన్‌డ్రి నౌకాస్థావరం "ఐ ఎన్. ఎస్ సర్కార్స్" ను అయన సందర్శించారు

మంత్రివెంట కమాండర్ గోపీనాథ్ పున్నారు

ఆ సాయంత్రం డ్యూటీ వేళలో నౌకా నిర్మాణ కేంద్రం ఆవరణలో మేనేజిమెంటు యేర్పరిచిన కార్మికుల ఎజిలోకూడా అయన మాట్లాడారు. (వి. వి)

ప్రొద్దుటూరు వ్యాపార వర్గాలకు తపాలా-తంతి సౌకర్యాల యిబ్బంది

ప్రొద్దుటూరు అక్టోబరు 20

రాయలసీమలో ప్రధాన వాణిజ్య కేంద్రాలలో ఒకటైన ప్రొద్దుటూరుకు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు సక్రమంగా పనిచేయక పోవటాన్ని గురించే యిటీవల జరిగిన ప్రొద్దుటూరు వ్యాపార ప్రముఖుల సమావేశంలో తీవ్రముగా విమర్శించబడింది గత ఆదివారం శ్రీ అబ్బుటి గంగయ్యశెట్టి అధ్యక్షతను ఈ విషయంపై సమావేశం జరిగింది. ఈ పట్టణ పోస్టాఫీసుద్వారా సగటున ప్రతిదినం 60 టెలిగ్రాములు అన్ని ప్రదేశాలకు వెళ్లుకాలు 60 టెలిగ్రాములు అన్ని ప్రదేశాల నుండి వస్తాయి. రోజుకు తరబడి టెలిగ్రాఫ్ లైను సక్రమముగా పనిచేయకపోవడం వలన ప్రజానీకానికి ముఖ్యంగా వ్యాపారస్తులకు ఎక్కువ ఇబ్బందులు కలుగుతున్నాయి ప్రస్తుతం టెలిగ్రాములన్నీ కడప హెడ్ ఆఫీసుద్వారా సమాచారం తరలింపబడంవల్ల కాస్యం కావడమేగాక ఏ కారణంవల్లనైనా ఇబ్బంది సంభవించినట్లయితే తంతిసమాచార రవాణాకు అవరోధం కలుగుతున్నది.

ఇది యిలా వుండగా టెలిఫోన్ విషయంలో కూడ ఎత్తిన్నలు చెప్పుకోతగినంత మెరుగుగా లేవు, లోగడ ప్రొద్దుటూరునుండి మదరాసుకు ఎరాపరి లైను వుండేవుండబట్టి ట్రంకు కాల్సు విషయము ఏ మాత్రం కాస్యం కలుగలేదు, కాని ఏ కారణంవల్లనో తమలైను తీసివేయబడి కడప నుండి రెండు లైన్లు మద్రాసుతో కలిపిన పలితంగా ప్రతి ట్రంక్ కాల్‌కు కడప ఎక్చేంజి పై ఆధారపడి వలసి వస్తుంది. అత్యవసరమైన కాలికి కూడ గంటల తరబడి నిరీక్షించ వలసి వుంటున్నది. ఈ విషయాన్ని టెలిఫోను అధికారులకు తెలియపరచడం. వారు లైను సక్రమముగా లేదని తెలియజేయటం పరిపాటి అయింది.

ప్రొద్దుటూరులో 115 టెలిఫోనులు కలిగి వుంటూ కడపకంటె అదనమైగా ఆదాయం వస్తున్నప్పటికి తగు సౌకర్యములు కలుగజేయనందులకు వ్యాపారస్తులు విచారిస్తున్నారు (వి. వి)

భూస్వాములాక్రమించిన భూముల్ని గిరిజనులకు స్వాధీనపర్చాలి : పార్వతిపురం తాలూకా గిరిజనమహాసభతీర్మానం

శ్రీకాకుళం, అక్టోబరు 21

"వ్యవసాయానికి పనికివచ్చే భూములున్న ప్రతిచోటా గిరిజనకాలనీలు పెట్టి స్కూళ్ళు స్థాపించి బాలురకు పుస్తకాలను ఏర్పాట్లు చేయాలి. 1917 రెగ్యులేషనుకు విరుద్ధంగా భూస్వాములు ఆక్రమించిన భూములన్నీ గిరిజనులకు పంచి పెట్టాలి" అని శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంతాలూకా గిరిజన ద్వితీయ మహాసభ తీర్మానించింది.

ఈ మహాసభ గుమ్మ గ్రామంలో అక్టోబరు 17 న జరిగింది. 60 గ్రామాల నుండి మూడు వందలమంది గిరిజనప్రతినిధులు సభలో పాల్గొన్నారు ప్రతినిధుల సభకు జిల్లా గిరిజన నాయకులు శ్రీ వి. సత్యనారాయణగారు అధ్యక్షతవహించారు. కార్మికసంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ మండే పిల్లయ్య జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి రామలింగారావుగార్లు ఈ సభలో పాల్గొన్నారు వర్షంలో పాల్గొన్న ప్రతినిధులు పార్వతి ఉద్యోగస్తులు గిరిజనుల యొక్క ఆక్రమణగా వ్యవహారిస్తూ బంజుల్ల సాగుచేయడం నియ్యరాదంటేని పాలు వ్యవసాయానికి ఆటంకం కలిగిస్తున్నారని, అభ్యంతరంలేని కర్రెలు తెచ్చుకున్నందుకు జరిమానాలు విధిస్తున్నారని, బంచాలుపుచ్చుకుంటున్నారనిచెప్పారు.

శ్రీ వి. రామలింగారావు, శ్రీ మండే పిల్లయ్యగార్లు మాట్లాడుతూ ఏజెన్సీలోని వ్యవసాయానికి పనికివచ్చే భూములన్నిటికి పీటి పనరుజరిగించి గిరిజనులకు ఇచ్చి, ఆ భూముల వ్యవసాయాన్ని ప్రభుత్వం అభివృద్ధిపరిచేలాగా ఆందోళన పోరాటాలు సాగించాలన్నారు

ఈ క్రింది తీర్మానాలు ఆమోదింపబడ్డాయి

గిరిజనులకున్న అప్పులపై మారుపోరియం ప్రకటించాలి.

గిరిజన సమితులను గిరిజనులే అధ్యక్షులుగా వుండాలని గిరిజనులపై పెట్టిన కేసులు ఏజన్సీ రాజీన్యాయస్థానాలు పెట్టి వివారించాలి.

కాలూకా గిరిజనసంఘానికి శ్రీ బి శ్రీరాములుగారు అధ్యక్షులుగా, శ్రీ కె. అప్పన్న కార్యదర్శిగా, శ్రీ అరిగి పోములు, శ్రీ మల్లయ్యలు సహాయ కార్యదర్శులుగా మరో 18 మందితో కార్యవర్గం ఎన్నుకోబడింది

తరువాత పెద్దమంది గిరిజనులు ఎర్రకొండాలకో ఊరేగింపు జరిపారు. సాయంత్రం జరిగిన పెద్ద బహిరంగసభకు శ్రీ వి. సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ రామలింగారావు, కాసన సత్యము శ్రీ పిల్లయ్యగార్లు ప్రసంగించారు.

ఆంధ్ర పేపరు మిల్లు ఫినిషర్లపై ఒత్తిడి

రాజమండ్రి, అక్టోబరు 20

ఆంధ్ర పేపరు మిల్లును ప్రభుత్వంవారు స్వాధీనము చేసుకొన్నప్పటి నుండి నేటి వరకు ఫినిషరు 35 రీములు హాండ్‌ఫినిషరు 25 రీములు చేయవలసియున్నది, కాని మిల్లు కార్మికులు మిల్లు శ్రేయస్సుకోరి ఫుల్‌ఫినిషరు 40 రీములు, వారి క్రిందివారు హాండ్‌ఫినిషరు, కూలీలు కూడా పైగ్రేడు సంపాదింపవలెనని కోరికచేతను అనుకూలంగలవారు అవకాశంచేతను వారు ఫినిషర్లతో సమానముగా 40 రీములు తయారు చేయుచున్నారు.

మేనేజిమెంటువారు ఇదే సరియైన అదను అని గమనించి ఫినిషర్లు 55 రీములు చేయవలసినవి, అట్లుచేయనియెడల వారిపై తగిన చర్యతీసుకుంటామని కార్మికులకు తెలియజేసినారు. కాని కార్మికులు ప్రయివేటురంగములో యున్నట్లు పీస్‌వర్క్ లేదా స్లాబ్‌పద్ధతి, లేదా ఉన్నపుడు 6 రూపాయి ఇవ్వాలని కోరినారు దానికి ధనరూపేణా ఎట్టిమార్పు చేయలేమని ఎని భారమును మాత్రము పెంపుచేయమని డబ్బు పెంచేవిషయము తరువాత ప్రభుత్వానికి వ్రాస్తామని తెలియజేసినారు. దీనికంతకుకారణము, కార్మికులు తెలివిమీరిపోవటం, అధికారులోజాన, సరుగులోజాన తయారయిన పేపరు అగ్గిపెట్టెగా యుండకుండా కార్మికులు ఒక యాతర కార్మికులవలె ఓపరుస్తున్నారు (ప్రస్తుతము 7 సం॥ నుండి చేదనుకోండి.) లేకుండా చేయడానికి మేనేజిమెంటువాడుపేపరు సిట్టుగడ

ప్రతిరోజూ మిల్లు పల్పు కాల్వలలో నుండి గోదావరిలోనికి రు. 800 ల నుండి రు 1400 ల వరకు వదిలివేసే బాంబు ఎల్పు నీటిపాలు అగుచున్నది. ఇది ఎన్నినాళ్లు మేనేజిమెంటు వారి దృష్టికి తెచ్చినా అది వృథాయగుచున్నది.

అల్లుబాయేమన్నునుపయోగించెటందుకుగాను కాస్టబోర్డు సెక్షను స్థాపించి యున్నారు కాని యీ సెక్షనుకు నీటిని సెక్షనునుండి పీక్ అయిన ఎల్పును యపయోగించి దానికి బదిలీ కట్టబడుతూ కాస్టబోర్డుకు లాభమును కాగితాలపై చూపెట్టుచున్నారు.

మూడవ మిల్లుకు వచ్చిన బదులైన సామాన్యులు తెచ్చుటకుగాను వైగాగ్ నుండి స్పెషల్ ట్రాలిని రోజుకు రు. 100 అద్దెకు గత నెల 25 నుండి తెచ్చి నేటివరకు మూలపెట్టియున్నారు దీనికి అద్దె చెల్లించడము మాత్రం తప్పదు.

కెంకర్లు సాంకేతిక్ చేయునపుడు తక్కువ పెట్టి ప్రస్తుతమయున్నవారిని తగ్గించి జారల అనుభవంకల అధిక డబ్బు యిచ్చుట అన్యాయము కంట్రాక్టు పద్ధతి అల్లాగే యున్నది. (వి. వి)

'జన జీవన' వారపత్రిక

వరంగల్, అక్టోబరు 18

'జన జీవన' అనే పవిత్ర తెలుగు వార పత్రిక సంపాదకులుగా, సుప్రసిద్ధులుగా, ప్రచురణ కర్తగా నేడు వరంగల్ జిల్లా కలెక్టరు వద్ద శ్రీ ఎం. రమాకాంతరావు డిక్లరేషన్ దాఖలు చేశారు

పత్రిక నవంబరు 16నుంచి వెలువరుతుంది.

శ్రేణులు

ఆంధ్ర సాహిత్య అకాడమీ సభ్యత్వం

అర్యా,

ఆంధ్రసాహిత్య అకాడమీ పునర్నిర్మాణం త్వరలో జరుగనున్నట్లు ప్రకటించబడింది. ఇందులో ప్రాతినిధ్యం ఆంధ్రరాష్ట్రంలో తెలుగు సాహిత్యసేవచేసిన వారికి, ఆర్థికపరి కవిపండితులకు ఆ రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలకు మాత్రం పరిమితం చేయబడింది.

రాష్ట్రేతర ఆంధ్రులలో తెలుగు భాషా సాహిత్యాలకు సేవచేసినవారికి, ఆంధ్రభాషా కాలలను పరిపాటుచేసి పోషిస్తూవున్న సంస్థా, మైసూరు విశ్వవిద్యాలయం వారికికూడా సభ్యత్వం యివ్వడం సముచితంగా వుంటుంది వీరి అనుభవంకూడా ఆంధ్ర భాషాసాహిత్యాలకు దోహదం కాగలదని ఆశించవచ్చు రాష్ట్రేతరాంధ్రులైన వారంతా ఆంధ్రరాష్ట్రానికి చెందినవారే! ఉద్యోగరీత్యాంధ్ర రాష్ట్రేతరులైన వారు.

నిర్వాహకులు, శ్రీ. సుబ్బారావు, ఎం.ఏ., బి.ఇడి. తెలుగు భాషాశాస్త్రాధ్యక్షుడు మైసూరు విశ్వవిద్యాలయం

భూస్వాముల తుపాకులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

అర్యా,

నెం రోజులనుంచి భూస్వాములు రాటోయి వంచాయతీ ఎన్నికలను దృష్టియందుంచుకొని రక్షణపేరుతో పొందిన తుపాకులతో హత్యలు, గూండాయిజం, దౌర్జన్య కార్యలు సాగిస్తున్నారు. ప్రజలు ప్రశాంత జీవితం సాగించలేక పోతున్నారు. బమ్మరాలూకా పేదేపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులను లాంటేలో నిర్బంధించి సాగించిన దౌర్జన్యం, తుపాకులతో ప్రదర్శనం. గ్రామకక్షల పేదతో ఏనుకూరు గ్రామ పంచాయతీ అధ్యక్షుని హత్య, పాల్వంచ తాలూకా దామర చెరువు వెంకటేశ్వరరావు తుపాకులతో సాగిస్తున్న దౌర్జన్యకాండ. యిల్లెందు తాలూకా సీతారామపురంగ్రామదూస్వామి సర్పా కినన్‌రావు తుపాకి, ఏ స్థలంతో గ్రామ రైతులపై కాల్పులు జరపటం మొదలగునవి యాదృచ్ఛికమైన సంఘటనలుకావు. నిర్దిష్టమైన ప్రణాళికతో ఈ కార్యక్రమం జరుగుతున్నట్లుగా స్పష్టమవుతున్నది. ప్రభుత్వ చొరవం యీ దుర్మార్గాలను పరోక్షంగా బలపర్చుతున్నట్లుగా అర్థమౌతున్నది. 18-10-63 తేదీన పాల్వంచ తాలూకా దామర చెరువు గ్రామ రైతులు ఐన్నె శేషయ్య, పొన్నగంటి నాగయ్య అయ్యన్నపాలెం వెళ్ళి తిరిగి వస్తుండగా దామర చెరువు వెంకటేశ్వరరావు గూండాలైన బుక్కిడి ముత్తయ్య, పైదా సోమయ్య దారికాచి ఐన్నె శేషయ్య, పొన్నగంటి నాగయ్యలను విచారితంగా కొట్టినారు. దామరచెరువు వెళ్ళితే ప్రాణం తీస్తామని చెప్పినారు. తదుపరి పోలీసులు శేషయ

కార్మిక రంగం

తిరుపతి దేవస్థాన ప్రెస్ కార్మికులకు తక్కువ వేతనాలు

తిరుమల-తిరుపతి దేవస్థానానికి కాణి వచ్చే అనేక శాఖలలో ముద్రణాలయము ఒకటి. దేవస్థాన ముద్రణాలయము కుమారు 4 లక్షల పేట్టుబడితో నిర్వహించబడుతూ వున్నది. తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళం, కన్నడం, సంస్కృతం వగయిరా భాషలు నమ్మదిగా కలిగి, ఆటో మాటిక్ హీడిల్‌బర్గ్‌షీలెండర్లు-క్రెడిల్స్-మానోకాస్టింగ్ తతింగో-బైండింగ్ మొదలగు అధునాతన యంత్రములు గలిగివున్నది. ఇంతమంచి సామాగ్రివుండి పెట్టుబడికి తగిన ఆదాయము రాకపోవుట నివారకరం. అందులకు కారణము, తగిన మేనేజిమెంటు లేకపోవుట, ప్రెస్‌లో పనిచేయు తక్కువ వేతనాలకై నా జీతాల నిర్ణయం వగైరాలతో తగిన పోత్సాహం లేకపోవుటయే అందులకు కారణముగా ఆ సంస్థాన్ని తూచిన నిపుణులు చెప్పుచున్నారు.

ఈ ప్రెస్‌లో వున్న పనివారిలో సగం మందికి పైగా సుమారు 15 సంవత్సరములకు పైగా పనిచేస్తున్నారు.

ఈ ప్రెస్‌లో 40 మందిని దేవస్థానపు మేనేజిమెంటు మొదటి గ్రేడు రెండవగ్రేడుగా విభజించినది. దేవస్థాన ఇతరశాఖలలో వర్తించే విధానమే ప్రభుత్వ ప్రెస్ ఎనివారికిచ్చే వేతనములుగాని, సెలవులు వగైరా సౌకర్యములుగాని, అసలు జరపటం లేదు. 1958 వ సంవత్సరమున రెండవ వేతన నిర్ణాయక సంఘ సిఫార్సుల ప్రకారము, వేతనములు పునర్వ్యవస్థీకరణ చేసినప్పుడు దేవస్థానం మేనేజిమెంటు అధికారి నిర్ణయించి అనుమతి పొందినదే కాని ఆ నివేదిక ప్రకారమే అమలుపర్చటం జరిగింది. కాని ఈ ప్రెస్ కార్మికులకు మాత్రము ఆ వేతనములు నిర్ణయించుటలో అవక తవకలు జరిగాయి. ఇప్పుడు మొదటి గ్రేడు, రెండవ గ్రేడు, అను పేర్లతో దేవస్థానం ప్రెస్‌లో మొదటి గ్రేడు కార్మికునికి, రూ 41-2-85 మూలవేతనముగా నిర్ణయించి అమలు చేయటం జరిగినది. కాని ఇదే మొదటి గ్రేడు కార్మికునికి ప్రభుత్వ ప్రెస్‌లో రూ. 50-2-84-3-85 మూలవేతనముగా నిర్ణయించడం జరిగినది.

అనగా గవర్నమెంటు ప్రెస్‌లోని గ్రేడు I కార్మికుడు 50 రూ మూలవేతనము + 34 రూ కరువుభత్యము కలిపి రూ॥84 ప్రారంభ వేతనమును పొందగలుగుచున్నారు కాని ఇదే గ్రేడ్ I కార్మికునికి దేవస్థానం మేనేజ్‌మెంటు వారు నిర్ణయించిన ప్రకారం రూ 41 మూలవేతనము x30 రూ॥ కరువు బత్తా కలిపి 71 రూ॥ మాత్రమే ప్రారంభ వేతనముగా పొందగలుగుచున్నారు అంటే పూర్తి వేతనములో గవర్నమెంటు ప్రెస్ కార్మికునికి, దేవస్థానం ప్రెస్ కార్మికునికి బోల్చుకుంటే రు 13 ల వ్యత్యాసం తనబడుచున్నది. ఇదే విధముగా రెండవ గ్రేడు కార్మికులకు కూడ వర్తించజేయటం జరిగింది గవర్నమెంటు ప్రెస్‌లో గ్రేడ్ II కార్మికునికి 41-2-60 రూ॥ మూలవేతనముగా నిర్ణయించుట జరిగింది కాని ఇదే గ్రేడ్ II కార్మికునికి దేవస్థానం మేనేజిమెంటు 30-1-45 రూ॥ మూల వేతనం ఇస్తున్నారు అనగా ప్రభుత్వపు ప్రెస్‌లోని గ్రేడ్ II కార్మికుడు 41 మూలవేతనము+30 కరువు బత్తా కలిపి 71 రూ॥ ప్రారంభ వేతనముగా పొందగలుగుచున్నారు కాని దేవస్థానం ప్రెస్‌లో ఇదే గ్రేడు II కార్మికుడు 90 రూ॥ మూలవేతనము+30 కరువుబత్తా కలిపి 60 రూ॥ ప్రారంభ వేతనముగా పొందగలుగుచున్నారు అంటే గవర్నమెంటు దేవస్థానం ప్రెస్‌లోని II గ్రేడు కార్మికులకు బోల్చుకుంటే దేవస్థానములో 11/- ల వ్యత్యాసము తనబడుచున్నది. దీనినిబట్టి చూచిన దేవస్థానపు మేనేజిమెంటు దేవస్థానం ప్రెస్‌లో మొదటి గ్రేడు పనివారిని, ప్రభుత్వ ప్రెస్ రెండవగ్రేడు పనివారికి సమానముగా ఎరిగణించి, రెండవగ్రేడు పనివారిని మరీహీనముగా పరిగణించటం జరిగింది.

ప్రభుత్వ ప్రెస్సులోని 1 2 గ్రేడులలో పని దేవస్థానం 1, 2 గ్రేడుల పని ఒకే విధమైనదియు, జీతముల నిర్ణయములలో ఈ విధమైన వ్యత్యాసములు కూడపనియు దేవస్థానపు అధికార్ల దృష్టికి, దర్శక కర్తల సంఘ దృష్టికి తీసికొని వచ్చినా ఎటువంటి ఖాస్యంగా వుంది.

రెండవ వేతన నిర్ణాయకసంఘ నివేదిక ప్రకారం 1-11-1958 లో వీరికి వేతనముల పునర్వ్యవస్థీకరణ సక్రమముగా జరుగలేదు.

ఎందుకు ఈ విధంగా కొంతమంది కార్మికులకు దర్శక కర్తల సంఘం ఆమోదించిన వేతనములు మంజూరై, కొంతమందికి కాకపోవటం, వివరించగా 41-2-85 రూ॥ మూల వేతనము పొందేవారికి 70-2-10 రూ. కరువుబత్తాను మూల వేతనముతో కలుపుచూ చేసిన నిర్ణయ ప్రకారమగునేకాని, (డి ఎ కలిపిన స్కేలు దేవస్థానం దర్శక కర్తల సంఘం ఆమోదించినట్లు మంజూరు చేయుట తప్పనియు అదేవిధంగా 30-1-45 మూల వేతనము పొందే గ్రేడ్ II వారికి డి ఎ కలిపిన స్కేలు ప్రకారము రు 55-2-70 మూల వేతనముగా నిర్ణయించవలెనేగాని దర్శక కర్తల సంఘం అమోదించినట్లుగా మంజూరు చేయుట తప్పనియు అంటూ మిగిలిన పనివారికి వేతనాలు మంజూరు చేయుటలో జాప్యం చేస్తు నట్లు తెలుస్తున్నది

1-11-1958 లో ఈ కార్మికులకు గవర్నమెంట్ ప్రెస్‌లోని కార్మికులకు వర్తించే విధంగా వేతనములు నిర్ణయించుటకు అప్పయయిన దర్శక కర్తల సంఘం సరైన తీర్మానము చేయకపోవుట, మరల 1-11-1961 లో కూడా సక్రమ వర్తింపుకు సరైన తీర్మానము చేయుటలో, లోపముస్నందువల్ల ఈ ప్రెస్‌లోని కార్మికులు చాలా అన్యాయమునకు గురౌతున్నారు. కావున 1-11-63 నుండి వేతనముల నిర్ణయంలో వీరికి జరిగిన అన్యాయమును ఇప్పటికైనా దర్శక కర్తల సంఘంవారు తీర్చుగా విచారించి 22-10-63 న జరుగబోవు సమావేశంలో తగిన నిర్ణయం చేయవలసియున్నది.

సోవియట్ కార్మిక సంఘాల పాత్ర

సోవియట్ దేశంలో కార్మిక సంఘాలు ఉత్పత్తి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటున్నాయి కార్మికులు తమ కర్మాగారం అభివృద్ధి పట్ల, మొత్తం జాతీయార్థికాభివృద్ధి పట్ల తమ బాధ్యతను గుర్తించేటట్లు కార్మిక సంఘాలు పని చేస్తాయి

లక్షలాది పారిశ్రామిక కార్మికులూ, ఆఫీసు ఉద్యోగులూ శ్రమఉత్పాదన శక్తిని పెంపొందించడానికి, మేలురకం వస్తువులనుత్పత్తి చేయడానికి తీవ్రకృషిచేయడం ద్వారా ఉత్పత్తి నిర్వహణలో పాల్గొంటున్నారు.

సామ్యవాద శ్రమ ఉద్యమం

1961 లో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 21 వ మహాసభకు ముందు సామ్యవాద శ్రమ ఉద్యమం సోవియట్ దేశమంతటా వ్యాపించింది. ఈ ఉద్యమం మొదలై నాలుగేళ్ళు గడచిన తరవాత ఈనాడు 2 కోట్ల 30 లక్షల మంది శ్రమజీవులు యీ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

ప్రతి కర్మాగారంలోనూ, పారిశ్రామిక సంస్థలోనూ నిర్మాణ ప్రాజెక్టులోనూ ఉత్పత్తి స్థాయిలో సంఘాలను నెలకొల్పడంద్వారాకూడా కార్మిక సంఘాలు ఉత్పత్తి నిర్వహణకు కోడ్పడుతున్నాయి ఈ సంఘాలలో సామాన్య కార్మికులు, ఇంజనీర్లు, ఆఫీసు ఉద్యోగులు, ప్రతినిధులూ చురుగ్గా పాల్గొంటున్నారు

ఈ సంఘ సమావేశాలలో ప్రస్తుతం దీర్ఘకాలిక ఉత్పత్తి ప్రణాళికల ముసాయిదాలు, యజమానులూ, వివిధ శాఖాధికారులూ యిచ్చే వివేదికలూ చర్చింపబడతాయి కొత్తయంత్రాలను ప్రవేశపెట్టడంద్వారా ఉత్పత్తి యాంత్రీకరణకూ స్వయంచలనీకరణకూ ఎతకాలనూ ఉత్పత్తి కోటాలనూ, వేతనాల సమస్యలనూ యీ సమావేశాలలో చర్చిస్తారు. ఈ సమావేశాలు చేసే నిర్ణయాలూ, ప్రతిపాదనలూ నిర్వాహకులు పాటించి తీరాలి

ప్రతి పారిశ్రామిక సంస్థలోనూ కార్మిక సంఘం ఏపేటా నిర్వాహకులతో సమిష్టి ఒడంబడిక చేసుకుంటుంది ఇది ఉత్పత్తికి ఎంతగానో దోహదపడుతుంది దీని ఒడంబడిక, దీని ఒడంబడిక తయారుచేయడంలో కార్మికులంతా పాల్గొంటారు. కార్మికసంఘం యీ ఒడంబడికలో కార్మికుల ప్రయోజనాలకు ప్రాధాన్యం వహిస్తుంది.

సాంఘిక భీమా

సోవియట్ దేశంలో సాంఘిక భీమాకు అవసరమైన అర్థంతా ప్రభుత్వమే భరిస్తుంది ట్రేడ్‌యూనియన్ సభ్యులు యిందుకోసం డబ్బు చెల్లించవలసరంలేదు అయితే కార్మికులందరూ సాంఘిక భీమా ఫలితాలను పొందుతారు అంతేకాదు, కార్మిక సంఘమే సాంఘిక భీమాపై అజమాయిషీ జరుపుతుంది. ప్రభుత్వం ఇందుకై కేటాయించేడబ్బుకార్మికసంఘంచేతుల్లో వుంటుంది. ఈ నిధి ఏడాది కేడాది ఎక్కువవుతూ వుంటుంది సాంఘికభీమా నిమిత్తమై సాలుకు సగటున ఒక్కొక్క కార్మికునకు యీ దిగువ విధంగా డబ్బుఖర్చు పెట్టారు

సంవత్సరం	1940	1950	1955	1960
రూబుల్సులో	26.3	52.7	54 6	120 9
1949 లో పార్టీతో పెరుగుదల శాతం	100	186	192 5	426,9

అత్యధిక వచ్చినప్పుడు ధన సహాయం, ప్రసూతి సెలవుల్లో డబ్బు చెల్లింపు, సెనర్లు దీర్ఘకాలం ఎనిచేసినందుకుపోను ఎలు, కుటుంబ పోషకుడుదుర్మరణం పాలయితే పిల్లలకు ధనసహాయం, వికలాంగులకు ఆరోగ్య సదనాలలో చికిత్స, విశ్రాంతి గృహాల నిర్వహణ, కార్మికుల బాలల సంక్షేమం - వీటన్నిటికీ సాంఘిక భీమాకి బడ్జెట్‌నుండి కార్మిక సంఘానికి డబ్బు కేటాయిస్తాయి

పారిశ్రామిక సంస్థలలోనూ, ప్రాజెక్టులలోనూ, కార్యాలయాలలోనూ సాంఘిక భీమాతో సంబంధించిన సమస్యలన్నిటినీ ట్రేడ్‌యూనియన్ కమిటీలే పరిష్కరిస్తాయి.

సాంఘిక భీమాసౌకర్యాలను అమలు జరుపడానికి కార్మిక సంఘానికు, కార్మికులూ, కార్యాలయోద్యోగుల నుండి దాదాపు 25 లక్షల మంది ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు చురుగ్గా సాయపడుతున్నారు

ఆరోగ్యాభివృద్ధి కార్యక్రమాలకై ట్రేడ్‌యూనియన్లు సాంఘిక భీమానిధినుండి లక్షల కొద్దీ రూబుల్సు కేటాయిస్తాయి పాలిక్లినిక్‌లలోనూ, కార్యాలయాలలోనూ మంచి పనిపరిస్థితులను సమకూర్చి వృత్తి వ్యాధులను అరికట్టడానికి వేలకొద్దీ డాక్టర్లు కృషిచేస్తున్నారు. ట్రేడ్‌యూనియన్లు అనేక డిస్పెన్సరీలను నెలకొల్పి కార్మికుల చికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నాయి, కార్మిక సంఘాల ఆజమాయిషీ క్రిందనున్న విశ్రాంతి గృహాలలోనూ ఆరోగ్య సదనాలలోనూ ప్రతి ఏటా లక్షలకొద్దీ కార్మికులు తమ సెలవులు గడపడమూ, చికిత్స పొందడమూ జరుగుతూంది, ట్రేడ్‌యూనియన్ విశ్రాంతి గృహాల, ఆరోగ్య సదనాల సంఖ్య, వాటిలో సౌకర్యాలు ఏటేటా ఎక్కువౌతున్నాయి.

ట్రేడ్ యూనియన్లు, కార్మికుల, కార్యాలయోద్యోగుల పిల్లలకోసమై 6,300 బాలవంతు వేసవి శిబిరాలను నడుపుతున్నాయి 1962 లో వాటిలో 45 లక్షలమంది బాలలు విశ్రాంతి వినోదాలను అనుభవించారు.

పనివారికి భద్రత

కార్మికుల భద్రతను, కంట్రోల్ జేసే అధికారం ట్రేడ్ యూనియన్లకుంది. కార్మికుల, కార్యాలయోద్యోగుల పని పరిస్థితులను అభివృద్ధి చేయడానికి ప్రతిఏటా బాల డబ్బు అర్పుచేయబడుతుంది. ఇందువల్లగడచినసంవత్సరాలలోగేళ్ళలో పారిశ్రామికప్రమాదాలుజీతాంతర్గతీయాయి

పనిలో రక్షణకూ పనిని శీఘ్రక చెయ్యడానికీ, ఆరోగ్యకరంగా చెయ్యడానికీ సోవియట్ ట్రేడ్ యూనియన్‌లు చాల ప్రాధాన్యమిస్తున్నాయి కమిషన్ల సభ్యులూ పౌరరక్షణ ఇన్‌స్పెక్టర్లూ మొత్తం 1 700,000 మంది. ఫ్యాక్టరీ యజమానులు రక్షణ నిబంధనలనూ, పారిశుధ్య ప్రమాణాలనూ పాటించేటట్లు చూస్తారు.

కొన్ని పరిశ్రమలలో ట్రేడ్‌యూనియన్లకు చెందిన సాంకేతిక ఇన్‌స్పెక్టర్లుకూడా కార్మికుల రక్షణ నిబంధనలనూ, పారిశుధ్య సూత్రాలు అమలు జరిగేటట్లు చూస్తారు. వారి ఆదేశాలను ఫ్యాక్టరీ యజమానులు పాటించి తీరాలి ఈ ఇన్‌స్పెక్టర్లు తనిఖీచేసి అంగీకారాన్ని తెలియజేయనిదే ఏ కొత్త ఫ్యాక్టరీ పని ప్రారంభించడానికి వీలులేదు.

సోవియట్ కర్మాగారాలలో కార్మికుంభద్రతా సమస్యలను అనేక వైజ్ఞానిక సంస్థలు ఎరిశీలిస్తున్నాయి ఇలాంటి ఎరిశోధనలు జరిపేందుకు ట్రేడ్ యూనియన్లు అరు వైజ్ఞానిక సంస్థలను నెలకొల్పి నిర్వహిస్తున్నాయి

చేనేత పరిశ్రమలో మాంద్యం : నిరుద్యోగం

సహకార రంగం నిర్వీర్యంగా వున్నందున అందులో కూడా అందరికీ పనిలభ్యం కానిస్థితి

మంగళగిరి, అక్టోబరు 20

చేనేత పరిశ్రమకు ప్రతి సంవత్సరంలోను ఆగస్టుదగ్గరినుండి డిసెంబరువరకు గడ్డుకాలం తుకాలంలో చేనేత పరిశ్రమలోని మాస్టర్ వీవర్లు చేనేత కార్మికులు, చేనేత సొసైటీలు తీవ్ర సంక్షోభానికి గురియవుతుంటారు ఈ సంక్షోభ పరిస్థితిని తట్టుకొనలేని చిన్న మాస్టర్ వీవర్లు హమాలీ వీవర్లుగా తయారుకావటం కూడ తరుచు జరుగుతుంటుంది.

దేశంలో 28 లక్షల మగ్గాలు కలిగి, దాదాపు రెండుకోట్లమంది ప్రజలకు జీవనాధారమైన ఈ బృహత్తర కుటీర ఎరిశ్రమ యెడల ప్రభుత్వం ఎరైన ఆదరణ చూపడంలేదు.

ఈ పరిశ్రమలో జరుగుతున్నదేమంటే ప్రతి నిధ్యం వహించి పని చూపించగలుగుతున్న సహకార రంగానికే ప్రభుత్వ సహాయం పరిమితం కావటంవలన పరిశ్రమలోని అధిక సంఖ్యాకులకు ఉపయోగపడక పోవటంవల్ల ప్రభుత్వ సహాయం పరిశ్రమలోని కొందరు నాయకుల కుటీయలు కావటానికే తోడ్పడుతున్నది

సహకార రంగంలో చేరిన చేనేత పారిశ్రామికులకే సహాయం చెయ్యాలనేది ప్రభుత్వ విధానం అయితే మొత్తం ఎరిశ్రమనుసహకార రంగంలో ఇమిడ్చుటానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నదా అంటే అది ఉత్సాహాన్నిచ్చేదిగా వున్నది ఉదాహరణకు ప్రముఖ చేనేత కేంద్రాలో ఒకటైన మంగళగిరిలో సుమారు మూడువేల మగ్గాలకు పైన వున్నవి, ఇక్కడ 25 సంవత్సరాల నుంచి చేనేత సహకార సంఘం ఎనిచేస్తున్నది మూడువేల మగ్గాలలో ఈ సహకార సంఘంలో పనిచేసే మగ్గాల సంఖ్య ఎయిదూరా రెండు వందలకు మించదు మిగతా 28 వందల మగ్గాలు ప్రైవేటు మాస్టర్ వీవర్ల దగ్గిర పనిచేస్తున్నవి. మరి యా మగ్గాలన్నీ సొసైటీలో చేరటానికి వీమైనా ప్రయత్నించారా అంటే లేదు అందుకు ప్రయత్నించి మొత్తం మగ్గాలను నిర్వహించే సాధన సంపత్తిని ప్రభుత్వం ఆ సొసైటీకి కల్పించ లేదు

ఇది ఒక్క మంగళగిరి పరిస్థితే కాదు రాష్ట్రం మొత్తంమీద చూచుకొన్నా పరిస్థితి యింతకు భిన్నంగాలేదు మన రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మగ్గాలు వున్నవని లెక్కలు చెప్పుతున్నవి. వీటిలో సొసైటీల్లో పనిచేస్తున్నవి రాష్ట్రచేనేత సహకారసంఘం ప్రకటించిన 1959-60 వార్షిక నివేదిక ప్రకారం రాష్ట్రంలోగల 614 ప్రాథమిక చేనేత సొసైటీలలో 1,20,379 మగ్గాలు వున్నవి ఇందులో పనిచేస్తున్న మగ్గాలు 58682 మాత్రమే రాష్ట్రంలోని మిగిలిన 4½ లక్షల మగ్గాలు అధిక సంఖ్యలో మాస్టర్ వీవర్సు దగ్గర బహుతక్కువ సంఖ్యలో స్వంతంగా పనిచేస్తున్నవి మరి ఈ మగ్గాలన్నీ సహకార రంగంలో పని చెయ్యాలంటే సహకారరంగంయొక్క గత 20 సంవత్సరాల కృషిని పరిశీలించితే ఈ మగ్గాలన్నీ సహకార రంగంలో ప్రవేశించటానికి కొన్ని శతాబ్దాలూహన పట్టుతుంది

చేనేత ఎరిశ్రమ పేరుతో ప్రభుత్వం ప్రాథమికలద్వారా కేటాయించుతున్న కోట్ల కొలది రూపాయలు సద్వినియోగం అయి చేనేత ఎరిశ్రమ అభివృద్ధి చెందటానికి సహకార సంఘాల దగ్గర తగిన సాధన సంపత్తి అధిక బలంలేదు ప్రభుత్వం తాను ఈ పరిశ్రమకు ఏదో సహాయం చేస్తున్నామనుగా అనేసంతృప్తి ఎత్తడంవల్ల ఈ ఎరిశ్రమ సమస్య పరిష్కారం కావడంలేదు

లక్షలకొద్దీ చేనేత కుటుంబాలు సహకార రంగం వెలుపల విపరీతంగా పెరుగుతున్న ఎాలు, రంగుల ధరలతోను ఈ వ్యాపారంలో ఏర్పడుతున్న వ్యాపారబూర్జువాల సంతతి రంగంలో నాలుగునెలలు మజూరీలు కోతపడి పనిరోజులు కుంటుపడి కరువు పరిస్థితులతో అర్థాకలికి లోనై అవస్థపడటం జరుగుచున్నది

మొత్తం చేనేత పరిశ్రమను సహకార రంగంలో ఇమిడ్చేముందు సుమారుగా 80 వంతుల మంది చేనేతపనివారికి పని చూపించుతున్న మాస్టరు వీవర్సుకు కూడ తగిన సహాయంచేసి తోడ్పడవలసిన ఆవసరం వున్నది. కోజరోజుకు పెరుగుతున్న నూలు ధరలను వ్యాపార హద్దుంతోను సమత బొరున్న మాస్టర్ వీవర్లు, పెరుగుతున్న పుడిసుకుల ధరలను గుంగూడా చేనేత బట్టధర పెంచటానికి మిల్లుల పోటీవల్ల సాధారణ ప్రజా జీవన పరిస్థితులవల్ల మాస్టర్ వీవర్లు చేనేత కార్మికుల మజూరీ తగ్గించి వ్యాపారంలో నెలులుదాటు కల్పించుకొనటానికి ప్రయత్నించుటం పరిపాటి, పలితంగా అధిక ధరలవల్ల కుటుంబపోషణ భారమై కృంగిపోతున్న చేనేత పారిశ్రామికులు మరింత కృంగిపోవటం తమకూలి తగ్గించినందువల్ల ఏర్పడిన పరిస్థితినుంచి బయటపడవేసి చేనేత కార్మికు మధ్య మాస్టర్ వీవర్సుమధ్య అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడుతవి.

ప్రభుత్వం నూలుధరల పెరుగుదలను అరికట్టకపోగా నూలుధరలు తగ్గించాలని కోరుతున్న చేనేతసంఘాలకు నూలుధరలు తగ్గాలంటే మిల్లుయజమానులమీద దానా వెయ్యండి అని చెబుతున్నది ప్రభుత్వం అలాగు చూచుకొన్న మిల్లుయజమానులు నూలుధరలు తగ్గించకపోగా నూలుణాణ్యతంకూడ తగ్గించి నానికరం నూలుఉత్పత్తి చేయించి మార్కెట్లో విరుదు చేస్తున్నారు జరుగుతున్నవల్ల చేనేత పరిశ్రమ నష్టానికి గురౌతున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని నూలు నాణ్యం నిలపెట్టేటందుకు ప్రయత్నం చెయ్యాలి నూలు ధారాళంగా సరఫరాచెయ్యాలి ఈ మధ్యకాలంలో పెరిగిన నూలుధరలు తగ్గింపుచెయ్యాలి రంగులు రసాయనాల దిగుమతికి ఎక్కువగా అవకాశం కల్పించాలి. మాంద్యకాలంలో చేనేత బట్ట నిలవెట్టుకొనుటకు సొసైటీలకిచ్చినట్లుగా మాస్టర్ వీవర్సుకు కూడా సరుకు హామీపై అప్పుమ్మాలి

ఇప్పటికే ప్రతిచేనేత కేంద్రంలోనూ లక్షలకొంది రూపాయల చేనేత బట్ట నిల్వలు పేరుకొన్నవనే అంకోళన ఎదురవుతున్నారు ఈ బట్ట విడుదల మరికొంత మందికి ఉపాధి కలిగించుటకు జరిగితే కాని ప్రారంభం కాదు కాబట్టి ప్రభుత్వం ప్రైవేటు మాస్టరు వీవర్సుకు కూడా పెట్టుబడి సౌకర్యం కలిగించి చేనేత పారిశ్రామికులను ప్రభుత్వం ఆదుకొన వలసివుంది (ఎ.వి)

కార్మిక న్యాయ స్థానాలకు వ్యక్తిగత ఫిర్యాదులు

మధ్యప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల చట్టం సవరణ

ప్రాతినిధ్య సంస్థగా గుర్తింపబడిన యూనియన్, ఒక ప్రత్యేక కార్మికుని విషయాన్ని చేబట్ట నిరాకరిస్తే ఆ కార్మికుడు స్వయంగా పారిశ్రామిక న్యాయస్థానముందు ఫర్యాదు చేసుకోవడానికి అవకాశం కల్పించే టందుకు వీలుగా మధ్య ప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల చట్టాన్ని సవరించారు.

ఇందుకోసం ఉద్దేశించిన బిల్లును ఇటీవలనే రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. అంతకు ముందే యీ అవకాశాన్ని పొందుపరుస్తూ గవర్నర్ ఒక ఆర్డినెన్సు అమలు జరిపారు.

మన పరిశ్రమలలో

డైరెక్టర్లకు లక్షల కొద్దీ జీతాలు

కార్మికులకు బోనసు పూజ్యం

మనదేశంలోని వివిధ పెద్ద నగరాలలో అనేక పరిశ్రమలలో పెట్టుబళ్ళు తలిగిన బర్డ్ అండ్ హెల్గర్స్‌గ్రూపు సంస్థకు చెందిన 8 గురు డైరెక్టర్లు తలకు రు 1 6 లక్షల చొప్పున ప్రతియేటా 8 లక్షలకొద్దీ రూపాయలు వేతనంగా పుచ్చుకుంటున్నారు ఈ గ్రూపు పరిశ్రమల్లో కార్మికులకు చెల్లించే బోనసుమాత్రం సంవత్సరానికి ఒకలక్ష 20 వేల రూపాయలు

మార్టిన్ బరన్స్ అనే మరో సంస్థకు చెందిన ఆర్గురు డైరెక్టర్లు ప్రతియేటా 9 లక్షల రూపాయల జీతం తీసుకుంటున్నారు ఈ సంస్థకు యిటీవల రు. 10½ కోట్ల లాభం వచ్చింది అందులో 20 లక్షల రూపాయలను వారు తమ అభిమాన రాజకీయ పార్టీలకువిరాళాలక్రిందఇచ్చారు. 1200 మంది కార్మికులు కి లక్షల రూపాయల బోనసు డిమాండు చేస్తున్నారు. "అబ్బా అంత పెద్ద మొత్తమా ?" అని యజమానులు విస్తుపోతున్నారు.

కోనసీమ ప్రెస్ కార్మిక సమావేశం

అమలాపురం, అక్టోబరు. 20

కోనసీమప్రెస్ కార్మికసంఘం ఏర్పాటుచేసిన సమావేశం 18వ తేదీన శ్రీ కె. వీరరాఘవులు అధ్యక్షతను జరిగింది శ్రీ యస్ రంగినాథ్ సమావేశంలో పాల్గొన్నారు.

కోనసీమలోని ప్రెస్ యజమానులు కార్మికులకు జీతంవరకూ కనిన వేతనములు అమలు జరపనందుకు సమావేశం నిరసన తెలియజేసింది, ఇంతవరకు చట్టం అమలు జరిపించుటలో విఫలమైనందుకు కార్మికశాఖను నిరసించారు, నవంబరునెలనుండి యజమానులు కనిన వేతనాల చట్టాన్ని అమలు పర్చాలనీ, చేసియడల తగు చర్య తీసుకొనుటకు కార్యక్రమాన్ని రూపొందించుతలసినదిగా కార్యవర్గానికి అధికారమిస్తూ తీర్మానించారు (పి.వి)

ప్రభుత్వం తలపెట్టిన జాయింట్ కౌన్సిళ్ల పథకం

సమ్మెహక్కు "విసర్జన" నిబంధనకు

రైల్వేపనివారి (జాతీయ) ఫెడరేషన్ అసమ్మతి

కేంద్రప్రభుత్వం విట్లీకౌన్సిల్‌సమానాపైరూపొందించిన జాయింట్ కౌన్సిళ్ళ పథకం నుండి రైల్వే, రక్షణ ఎరికరాల ఫ్యాక్టరీలు మొలయిన ప్రభుత్వ రంగ పారిశ్రామిక సంస్థలను మినహాయించాలని, రైల్వే పనివారి జాతీయ సమాఖ్య (యన్ యఫ్. ఐ ఆర్-ఐ యన్ టి. యు సి. అనుబంధ సంఘం) కోరుతున్నట్లు తెలియ వచ్చింది. ఈ పథకాన్ని సివిల్ సర్వీస్ ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేయాలని కూడా వీరు ప్రభుత్వానికి సూచించారు.

ప్రభుత్వ రంగంలోని పారిశ్రామిక సంస్థ అన్నింటికీ, పారిశ్రామిక ఎవాదాల చట్టం మాత్రమే వర్తించాలని వీరు సూచిస్తున్నారు

'జాయింటు కౌన్సిళ్ళ' పథకంప్రయోజనం పొందగోరే పనివారి సంఘాలు విడిగా సమ్మెహక్కును "విసర్జించాలి అనే నిబంధనను గూడా వారు వ్యతిరేకిస్తున్నారు పనివారికీ, యజమానులకు మధ్య తలెత్తే వివాదాలను ఎరిష్కరించుకొనేటందుకు సమగ్రమైన యేర్పాటు లేనంతకాలం, సమ్మెహక్కు, పారిశ్రామిక అశాంతి నివారించడం అసాధ్యమని వీరు భావిస్తున్నారు.

రైల్వేశాఖలో ప్రస్తుతం అమల్లో వున్న స్థాయిసమాలోచన యంత్రాంగం, ఇంచుమించుగా విట్లీ కౌన్సిళ్ళ సమానాలైనే యేర్పాటయిపుండనీ, ఆ యంత్రాంగాన్నే మరికొంత సంస్కరించి వివాదాల ఎరిష్కారానికి మధ్యవర్తి పరిష్కార ఎద్దతిని జతచేస్తే ఈ కొత్త పథకం ప్రయోజనం నెరవేరగలదని కూడా యన్ యఫ్ ఐ ఆర్ వర్గాలవారు సూచిస్తున్నారు. (ఐ పి ఏ)

ధాజమండ్రి

రాజమండ్రి తాలూకా ఎడుకల సంఘం జనరల్‌బాడీ సమావేశం 15 వ తేదీన శ్రీ తలపాక అదినారాయణ అధ్యక్షతన జరిగింది శ్రీ ఎస్ వి. చౌదరి అధ్యక్షులుగా, శ్రీ ఎనిండి తాతయ్య కార్యదర్శిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

గ్రామీణపేటలోని ఎందిమాంసం వంతకు తగ రించవాదనీ, సంఘానికి చెందిన తాతబుట్టలు తట్టలు అమ్ముకొనే వారికి ఆర్థిక సహాయం ఇవ్వవలాలనీ, తీర్మానాలు చేశారు.

రిక్రూటింగు మెంటుకు ఐ. యల్. టి. డి. పనివారి నిరసన

గుంటూరు అక్టోబరు 18

ఐ. యల్ టి డి కంపెనీ చేయనున్న రిక్రూటింగు మెంటు ప్రతిపాదనలకు నిరసన తెలియజేస్తూ ఉద్యోగులు, కార్మికులు సమైక్యంగా నల్లబాడ్జీలను ధరించి నేడు తమ పనులకు హాజరయ్యారు గుంటూరు బీరాలు టంగుటూరు, సత్తెనపల్లి,కాకినాడ,నంగళగిరి విజయవాడ, కొవ్వూరు, కాకినాడ శాఖలనుండి వచ్చిన వార్తలనుబట్టి ఈ ప్రదర్శనలు సూటికి నూరుపాళ్ళు జయప్రదంగా జరిగినవని ఐ యల్. టి డి కంపెనీ గుమాస్తాల సంఘ కోశాధికారి శ్రీ వి రామలింగేశ్వరరావు తెలియజేశారు.

'బి' క్లాసు కార్మికులుగూడా రిక్రూటింగు మెంటుకు నిరసన తెలియజేస్తూ నల్లబాడ్జీలను ధరించి గుమాస్తాలసంఘం నిలుపుకు సహకారాన్నిచ్చారు.

పరుచూరు

ఐ యల్ టి డి. కంపెనీ వుద్యోగుల కేంద్ర సంఘ ఆదేశానుసారం పరుచూరు బ్రాంచి జనరల్ బాడీ సమావేశం యీ రోజు శ్రీతులసి వెంకటేశ్వర్లు అధ్యక్షతను జరిగింది.

ఈనెల 16 న మేనేజిమెంటు యూనియన్‌కు యిచ్చిన నోటీసును గురించిసహాయ కార్యదర్శి శ్రీ బండా సుబ్బారావు వివరించారు నవంబరు 30 న మేనేజిమెంటు పెద్దయెత్తున ఉద్యోగులను రిక్రూటు చేయుటకు నిర్ణయించారనీ, దాని ఫలితంగా 600 మంది నిరుద్యోగమునకు, గురికావలసి వస్తుందనీ,దీనినిఅందరూ కలసికట్టుగా ప్రతిఘటించాలని కోరారు.

ప్రస్తుత పరిశీలులో మేనేజిమెంటు పైకి పారిశ్రామిక శాంతి తీర్మానమునకు వ్యతిరేకమనీ, ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించకొని మేనేజిమెంటు తీసికొన్న రిక్రూటింగు మెంటు విధానమును నిలుపుదల చేయవలసినదనీ ఎలుగుపు ప్రసంగించారు కంపెనీ చర్యకు నిరసనగా యీరోజు ఉద్యోగుందరూ నల్ల బాడ్జీలు ధరించారు.

విజయనగరం కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ

విజయనగరం, అక్టోబరు 21

విజయనగరం కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సాధారణ సమావేశం చిన్నపీపీలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో జరిగింది జిల్లా కమ్యూనిస్టుకమిటీ సభ్యులు శ్రీ కె. వి కె వల్లభరావు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు ఈ సమావేశం వరుసగా రెండు రోజులు జరిగింది.

జాతీయ విముక్తి ఉద్యమాలకు అగ్రగామి ఆఫ్రికా కార్మికోద్యమం

ఐ. సి. ఎఫ్. టి.యు, విచ్ఛిన్నకర విధానాలకు పరాజయం

ఆఫ్రికాలోని, ఆఫ్రికా కార్మిక సంఘాల కాన్ఫెడరేషన్ (ఇది అంతర్జాతీయ స్వేచ్ఛా కార్మిక సంఘాల కాన్ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థ). ఆఫ్రికా కార్మిక సంఘాల ఫెడరే

'పట్టణ ప్రజా సమితి అభ్యర్థులనే గెలిపించండి'

గుంటూరు మునిసిపల్ ఎన్నికల సందర్భంలో కమ్యూనిస్టు నాయకుల విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 20

గుంటూరులోని అభ్యుదయ కాముకులతో ఏర్పడిన పట్టణ ప్రజా సమితి అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికలలో గెల్పించ వలసిందిగా నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీమతి విమలాదేవి, శ్రీవేములపల్లి శ్రీకృష్ణ, శ్రీ కనపర్తి నాగయ్య మొదలగు కమ్యూనిస్టు నాయకులు పౌరులకు విజ్ఞప్తి చేశారు.

అరకు ముందు గాంధీ పార్కువద్ద నుంచి పెద్ద ఊరేగింపు బయలుదేరి, పట్టణంలోని ప్రధాన వీధులగుండా ఊరేగారు.

సిపిఐ కమ్యూనిస్టుపార్టీ, మరో 18 కార్మిక సంఘాల సమష్టి ఆధ్వర్యంలో జరిగిన ఈ పూరేగింపులో దాదాపు ఆరువేలమంది శ్రీ పురుషులు పాల్గొన్నారు. ఎర్ర జెండాల తోరణములతోను, యెర్ర జెండాలతోను, విచిత్ర వేష ధారణములతోను, పట్టణాభ్యుదయ నినాదాలతోను ఊరేగింపు మధ్యాహ్నంవరకు సాగింది

సాయంత్రం గాంధీపార్కులో జరిగిన బహిరంగసభకు ప్రముఖ న్యాయవాది శ్రీ తోన్నల గుప్త తోడేగారు అధ్యక్షత వహించారు.

ఏలూరు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి మీరమహదేవి, విమలాదేవి, బి. శ్రీనివాసరావు, శ్రీ కమ్మూరి నారాయణ, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ కమ్మిశెట్టి నాగేశ్వరరావు, శ్రీ కొండా వెంకటప్పయ్య, శ్రీ కొండా వెంకటేశ్వరరావు, శ్రీ కొండా వెంకటరత్నం, శ్రీ కొండా వెంకటేశ్వరరావు, శ్రీ కొండా వెంకటేశ్వరరావు, శ్రీ కొండా వెంకటేశ్వరరావు

SRI VENKATESWARA UNIVERSITY

Ithas been decided to permit bona fid teachers who are residents of the University area to appear, after private study, for the Oriental Title Examinations of this University, on the same conditions as in the case of other university Examinations Applications (in the prescribed form with the required certificates) or grant of exemption from the production of attendence certificates for the O I Examinations to be held in March April, 1964, should be sent so as to be received by the Registrar, Sri Venkateswara University, Tirupati, on or before 8-11-1963 Exemption will be granted only in subjects and courses in which candidates are presented for Examinations in 1964 from Oriental Colleges in the University area

B. SUBBA RAU,
Acting Registrar.

ఉప ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాలకు కారణాలు

ఆంతరంగిక విభేదాలని నందా కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, అక్టోబరు 22

అమ్రోహా, నవకాబాద్, రాజకోట ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడిపోవటానికి వివిధ స్థాయిలో అగుడుతున్న పార్టీ యంత్రాంగం లేకపోవటం, కాంగ్రెసు వాదులలో విభేదాలు, కారణమని నందా కమిటీ పేర్కొన్నట్టు తెలుస్తోంది

ఉప ఎన్నికలలో కాంగ్రెసుపొందిన పరాజయాలకు కారణాలు పరిశీలించవలసిందిగా శ్రీ నందా నాయకత్వాన ఒక కమిటీని కాంగ్రెసు నియమించింది

కాంగ్రెసు వ్యతిరేక వైఖరి ఏమీ ఈ ఉప ఎన్నికల ఫలితాలపట్ల ప్రదర్శిత మవలేదని నందా కమిటీ నిర్ధారణకు వచ్చింది విభేదాలు తీవ్రప్రమాదంగా పరిణమించాయని, వీటినుండి కాంగ్రెసు గుణపాఠాలు నేర్చుకోనట్లయితే ముప్పు ప్రాప్తించగలదని శ్రీ నందా కమిటీ పేర్కొన్నది

కాంగ్రెసు కార్యవర్గాలకి నివేదిక ఎప్పర్పించానని పత్రికా విలేకరులతో సంభాషిస్తూ శ్రీ నందా అన్నారు ప్రత్యేక పరిశీలకులు పరిపిన వివరణ ప్రాతిపదికగా ఈ నివేదిక తయారు చేయబడింది అయిన అన్నారు ఈ కమిటీలో శ్రీనందా కాక శ్రీయుతులు దాసప్పా బ్రహ్మానందం, పాటిల్ అరి మరేంద్రమోహన్ మోహన్, విద్యాలంకార్, ఎస్. ఎస్. మిశ్రాలు ఉన్నారు.

ఆంతరత్వం, మస్సర్ నిందారోపణలు కాంగ్రెసులోని బలహీనతను మరింత తీవ్రం చేసింది ఆర్థిక వ్యవహారాలను గురించి విస్తృతంగా ఓటర్లకు వివరించి తప్పిదం పొందిన కార్యకర్తలు కాంగ్రెసుకు లేదు బంగారం కంట్రోలు నిబంధనలు, దిర్ఘకాలి పొదుపు ఎత్తకంలాంటి ప్రభుత్వ విధానాలు ఓటర్లపై కలగచేసిన ప్రభావాన్నికూడ శ్రీ నందా కమిటీ పరిశీలించింది

కాంగ్రెసు పటిష్టం చేసేందుకై నందా కమిటీ కొన్నిసూచనలను తేసింది. కాంగ్రెసు కార్యకర్తలను తప్పిదు చేయటం క్రమశిక్షణను అమలు పరచటం మొదలయినవి ఆ సూచనల్లో ఉన్నాయి.

జపాన్ రుణ వినియోగంపై చర్చలు

టోక్యో, అక్టోబరు 22

భారతదేశం, జపాన్ రెండవమధ్య ఈ 32 కోట్ల 50 లక్షల యన్ రుణం వినియోగంపై జరిగిన సంప్రతింపులు నేడిక్కడ ముగిశాయి. ఒప్పందంపై వచ్చే గురువారం సంతకాలు జరుగుతాయి

ఈ సంభాషణలు మూడు వారాల క్రితం ప్రారంభమయ్యాయి

ఈ రుణం వినియోగంపై భారతదేశం జపాన్‌ల మధ్య చాల అభిప్రాయాలు వచ్చినట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడే ఈ ఒప్పందానికి జరుపబడిన అంగీకరించాయి.

కల్లు కంట్రాక్టరు దౌర్జన్య చర్యలు

అరికట్టాలని అధికారులకు విజ్ఞప్తి

బెల్లంపల్లి, అక్టోబరు 21

బెల్లంపల్లి కల్లు కంట్రాక్టరు బాలాగౌడ్ గ్రామాలలో పాగిస్తున్న దుర్మార్గాలను బయిటపెడ్తూ, వెంటనే తగువర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బి గంగారాం, జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ పి సరనయ్యగార్లు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

దొంగ సారా పట్టుకోవటం పేరున బాలాగౌడ్ కొంతమందిని వెంట వేసుకొని కర్రలు పట్టుకొని గ్రామాలమీదబడి జనాన్ని కొడుతున్నాడనీ వారినితీ నుకుపాయి నిర్బంధించి డబ్బు వసూలు చేస్తున్నాడనీ అతనిదౌర్జన్యాలకు గ్రామాలు అందోళనచెందుతున్నాయనీ ప్రకటించారు

బెల్లంపల్లి తాలిక్కలు బీడీ 20 శాతం మంది ఆస్మిలున్నాడనీ, ఈ దురన్యాయాన్ని అధికారులు అరికట్టాలని వారు కోరారు.

విజయనగరంలో దొంగతనం

విజయనగరం, అక్టోబరు 22

విజయనగరంలోని, నుద్దపేటి, హుకుంపేట, కవట్టం, ఎడమర బలిపేటి యింకా అనేక ట్ల దొంగతనాలు ప్రతిరోజూ జరుగుతుంగా గుతున్నాయి.

కేరళకాంగ్రెస్ విభేదాల పరిష్కారానికి శ్రీ శాస్త్రి, శ్రీ కామరాజ్‌ల కృషి

న్యూఢిల్లీ, అక్టోబరు 22

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోగల విభేదాలను ఎదిక్కరించడంలో మరి కొంత ప్రయత్నం చేయడంకోసం కాంగ్రెస్ అగ్ర నాయకులు శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, శ్రీ కె కామరాజ్‌లు తిరువనంతపురంలో వచ్చే శనివారంనుంచి మూడు రోజులపాటు గడపడానికి కార్యక్రమం నిర్ణయించుకొన్నారు

రాష్ట్రకాంగ్రెస్ కమిటీకి మూడు అధ్యక్షులు ఎన్నుకొనే విషయమై ఇటీవల ఎన్నికలలో జరిగిన సమావేశంలో రాష్ట్రకాంగ్రెస్ కమిటీలోఉన్న విభేదాలు ఒక్కొక్క మయ్యాయి

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికను నాదించే విధిత్తం కృషిచేయడానికై కాంగ్రెస్ అధివేశన వర్గం శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, శ్రీ కామరాజ్‌లను నియోగించింది

శ్రీ శాస్త్రి రేపు విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరుతారు. ఆయన అక్కడి నుంచి ఈ నెల 24 న మద్రాస్ వెళ్ళి, అక్కడ ఒకరోజు గడపి మరుసటి రోజు శ్రీ కామరాజ్‌తో కలసి కోయంబత్తూర్‌కు వెడతారు

కృష్ణాజిల్లాలో జోషి కార్యక్రమాలు

విజయవాడ, అక్టోబరు 23

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. యస్ ఆర్. శాస్త్రిగారు ఇలా ప్రకటిస్తున్నారు

"విజయవాడలో 22 వ తేదీన జరిగిన జనరల్‌బాడీ సమావేశానికి వర్షం కారణంగా చాలామంది వాస్తవ సభ్యులు హాజరు కాలేకపోయినా కనుక కృష్ణాజిల్లారోని తక్కిండి జనరల్ బాడీ సమావేశాలలోనూ శ్రీ జోషి పాల్గొంటారు.

23 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు గుడివాడలో, 24 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బందరులో.

ఈ సమావేశాలకు పార్టీ సభ్యులందరూ హాజరు కావాలని కోరుతున్నాను.'

జర్నలిస్టులు కాని పత్రికా ఉద్యోగులకు వేతనసంఘం

నవంబర్ 4 కల్లా సమాచారం అందజేయాలని కేంద్రం అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 22

పత్రికా సంస్థలలో పనిచేసే పాత్రికేయులు కాని ఉద్యోగులకు ఒక వేతన నిర్ణాయక సంఘం ఏర్పాటు చేసే సందర్భంలో వచ్చే నవంబరు 4 నాటికి కొంత సమాచారం అందజేయవలసిందిగా కేంద్ర కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖ పత్రికా సంస్థలలో పాత్రికేయులుకాని ఉద్యోగులు సంస్థలను కోరింది

వేతన నిర్ణాయక సంఘం ఏర్పాటు విషయంలో కార్మికుల ప్రాతినిధ్యం సమస్యపై ఒక నిర్ణయం తీసుకోవడానికి ఈ సమాచారం అవసరమైనట్లు నేడిక్కడ జారీ చేయబడిన ఒక పత్రికా ప్రకటనలోనుట్టి తెలుస్తున్నది

పత్రికా సంస్థలలో పనిచేసే పాత్రికేయులు కాని ఉద్యోగులు వేతన నిర్ణాయక సంఘం నియమించాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ మంత్రిత్వశాఖ యోచిస్తున్నదని, ఈ సందర్భంలో ఇందుకు సంబంధించిన సంస్థలు కేంద్ర చీఫ్‌లేబర్ కమిషనర్, గురుద్వారా రాన్‌జెంజిత్ రోడ్ న్యూఢిల్లీకి వచ్చే నవంబర్ 4 లోపుగా క్రిందిసమాచారం అందించాలని కోరడం జరిగింది.

1 సంస్థపేరు, విలాసం, 2 రిజిస్ట్రేషన్ నెంబరు, తేదీ 3 సంస్థ ఏ వార్తా పత్రికా సంస్థలో పనిచేస్తున్నదో, ఆ వార్తాపత్రిక పేరు (పూర్తి విలాసం ఇవ్వవలసి ఉన్నది), 4 1963 మార్చి 31 నాటికి ఆ సంస్థ సభ్యత్వం 5 ఏదైనా కేంద్ర కార్మికసంస్థకు గాని లేదా సమాఖ్యకుగాని, లేదా ఏదైన వార్తాపత్రిక ఉద్యోగుల సంఘానికిగాని అనుబంధంగా ఉన్నదా? అలా ఉంటే ఆ వార్తాపత్రిక ఉద్యోగుల సంఘంపేరు, విలాసమూ అలాగే కేంద్ర సంస్థ లేక సమాఖ్య, లేదా సంఘం విలాసం ఇవ్వవలసిఉంది

ప్రజా సమితిని గెల్పించండి

(1 వ పేజీ తరువాయి)

ప్రచారాలు చేసినా, దేశాన్ని సామ్రాజ్యవాదుల చేతులలో పడకుండగా చేయడానికి కమ్యూనిస్టు పార్టీ చివర వరకు కృషిచేసితీరుతుంది

కేంద్ర ప్రభుత్వం దగ్గరనుంచీ క్రిందివరకు వ్యాపించియున్న ఈ స్వార్థపరులు అటుబుక్కట్టిచి తీరాలి యిందుకుగాను ప్రజలంచీ పార్టీ దానికి బదులుగా, మనం క్రిందనుంచీ పూదులు బలపర్చుకుంటూ వెళ్లాలి, గనుక పంచాయతీసంఘం స్థాయినుంచీ, పురపాలక సంఘాలను, జిల్లా సమితులను, జిల్లా పరిషత్తులను మనం బలపర్చుకొంటూ రావడం అవసరం విజయమైన పోరాటం సాధించడానికి యిది అవసరం.

కాబట్టే యీ మునిసిపల్ ఎన్నికల సందర్భంలో మంచివారికి నిజమైన ప్రజా సేవకులను పట్టణ ప్రజాసమితి తరపున అభ్యర్థులుగా నిలిపియున్నారు వారందరికీ తప్పక ఎటు గెలిపించడానికి కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అంటూ, మహా విజ్ఞానవంతంలోని విషయాలు ప్రాముఖ్యతనుబట్టి ఎత్తిచూపుతూ మరొకమాట గుర్తుచేశారు.

తర్వాత, జిల్లా కమ్యూనిస్టు నాయకుడు, మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు బసవశ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణగారు ప్రసంగిస్తూ, పురపాలకసంఘాన్ని, అభ్యుదయ శక్తులు ఆపనరాన్ని గురించి నొక్కి చెప్పారు యీ సందర్భంలో పోటీచేస్తున్న అభ్యర్థులంతా ఎట్టి వారికి వోటర్లు తప్పక ఓట్లను యివ్వగోరారో ఆయన ఉదాహరణల పూర్వకంగా వివరించారు.

తర్వాత స్థానిక శాసనసభ్యులు శ్రీ కనపర్తి నాగయ్యగారు స్థానిక మునిసిపల్ రాజకీయాలను గురించి ప్రసంగిస్తూ, 1949 నాటినుంచీ ఎట్టణంలో జరుగుతున్న మునిసిపల్ చరిత్రను సమీక్షించారు ఈ తరుణంలో ఎట్టణ ప్రజా సమితి అభ్యర్థులకు ఒకఅవకాశం యిచ్చి, వారి ఎరిపాన మునిసిపల్ విషయాల్లో ఎలా వుంటుందో చూడవలసిందిగా ప్రజలకు వోటర్లకు విజ్ఞప్తి చేశారు.

తర్వాత ఎట్టణప్రజాసమితితరపున తయారు చేయబడిన పన్నెండు అంశాలగల "ఎట్టణాభివృద్ధి ప్రణాళిక"ను ఎలా చదివి వినిపించారు.

అనంతరం వివిధ వార్డులలోను పట్టణప్రజా సమితి తరపున పోటీచేస్తున్న అభ్యర్థులను అధ్యక్షులు ఎలాగు పరిచయం చేశారు

వందనములతో సభ ముగిసింది. (బి వి)

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ

బి. వి. యస్. సి. పరీక్ష ఫలితాలు

తిరుపతి, అక్టోబరు 22

1963 అక్టోబరులో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నిర్వహించిన బి వి యస్ సి ఎక్జిక్ ఫలితాలు క్రింద ఇవ్వబడ్డాయి

I బి. వి. యస్‌సి.

న్యూ రెగ్యులేషన్స్ - పూర్తి పరీక్ష

ప్రథమశ్రేణి : లేదు.

ద్వితీయశ్రేణి : 1 3 4

అనాటమీ పార్ట్ I లో ప్యాసయినవారు 5 9 11 15 18 20 21 22 26 27 30 32 నుండి 35 38 నుండి 51

బైయోకెమిస్ట్రీ ఫిజియాలజీ పార్ట్ I లో ప్యాసయినవారు 2 6 7 9 నుండి 13 15 నుండి 18 20 నుండి 24 26 నుండి 30 32 36 37 52.

అనిమల్ హస్‌బెండ్రీ పార్ట్ I (అనిమల్ మేనేజ్‌మెంట్) లో ప్యాసయినవారు: 2 5 6 7 9 10 16 33 34 172

అగ్రానమీ స్టాటిస్టిక్స్‌లో ప్యాసయిన వారు 2 5 6 7 11 నుండి 18 30 36 37 53 172

II బి. వి. యస్‌సి.

(న్యూ రెగులేషన్స్ పూర్తి పరీక్ష)

ప్రథమశ్రేణి లేదు.

ద్వితీయశ్రేణి 57 58 62 65 71 72 73 76 78 నుండి 81 83.

అనాటమీ II లో ప్యాసయినవారు: 60 67 84 85.

ఫిజియాలజీ II లో ప్యాసయినవారు 54 నుండి 56 59 నుండి 61 63 64 66 నుండి 70 74 82.

అనిమల్ హస్‌బెండ్రీ పార్టు II (పౌల్ట్రీ హస్‌బెండ్, బ్రీడింగ్) లో ప్యాసయినవారు 54 నుండి 56 59 నుండి 61 63 66 నుండి 70 74 75 77.

బ్యాక్టీరియాలజీ అండ్ ఇమ్యూనాలజీలో ప్యాసయినవారు: 54 నుండి 56 59 నుండి 61 63 64 67 నుండి 70 74 75 77 82

పారసైటాలజీలో ప్యాసయినవారు: 55 56 61 64 67 69 70 75 84 86 నుండి 90.

బి. వి. ఎస్‌సి.

(రెండవ సంవత్సరం)

(ఓల్డ్ రెగ్యులేషన్స్)

అనాటమీలో ప్యాసయినవారు: 91 నుండి 94

ఫిజియాలజీ ఇన్‌క్లూడింగ్ ఎక్స్‌పెరిమెంటల్ ఫిజియాలజీ, 91 92 95

పాథాలజీ, బ్యాక్టీరియాలజీ ఇన్‌క్లూడింగ్ ఇమ్యూనాలజీ: 91 నుండి 100.

బి. వి. యస్‌సి.

(మూడోసంవత్సరం)

(పూర్తి పరీక్ష)

ప్రథమశ్రేణి: లేదు.

ద్వితీయశ్రేణి 107 109 112

పారసైటాలజీ ఇన్‌క్లూడింగ్ హెల్మింథాలజీ బ్రూటోజూవాలజీ అండ్ ఎంటొమాలజీ 106 108 110 111 113 నుండి 122 126 నుండి 131 150 నుండి 154.

క్లినికల్ మెడిసన్ ఇన్‌క్లూడింగ్ థెరపూటిక్స్ అండ్ టాక్సికాలజీ 106 108 110 111 113 నుండి 128 132 నుండి 147 150 నుండి 162

ఫార్మకాలజీ ఇన్‌క్లూడింగ్ మెటీరియా మెడికా 111 113 నుండి 116 118 119 121 నుండి 125 129 132 నుండి 145 148 149 163 నుండి 166 168.

న్యూట్రిషన్ అండ్ డైరీ సైన్స్: 106 108 110 128 నుండి 125 130 131 146 నుండి 149 169 నుండి 171.

పశ్చిమ బెంగాల్ ఆహార పరిస్థితి

కోయంబత్తూర్, అక్టోబరు 22

పశ్చిమ బెంగాల్‌లో ఆహారపరిస్థితికి సంబంధించినంత మటుకు ప్రజలలో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తగినచర్యలు తీసుకుంటున్నాయని కేంద్రఆహార ఉపమంత్రి శ్రీ పి. ఎం. థామస్ నేడిక్కడన్నారు.

ఆల్జీరియా సరిహద్దు సమస్య!

నాజర్ సూచనకు బెన్ బెల్లా సమ్మతి

కైరో, అక్టోబరు 22

ఆల్జీరియా-మొరాకో, సరిహద్దు వివాద పరిష్కారానికి ప్రసిడెంట్ నాజర్ చేసిన ప్రతిపాదనను ఆల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా అంగీకరించారని అధికార ఎత్రిక అల్‌అహ్రామ్ నేడిక్కడ ప్రకటించింది

6 గురు సభ్యులుగల అరబ్ లీగ్ మధ్యవర్తిత్వ కమిటీ నేడు ఆల్జీర్స్‌కు బయలుదేరుతుందని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ కమిటీలో ట్యునీషియా, లైబీరియా, లెబనాన్, ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రతినిధులు, లీగ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖలీక్ హస్సౌనా, ప్రస్తుత సమావేశం అధ్యక్షుడు డాక్టర్ నాసర్ ఆలీఖోరీ, ఉన్నారు.

పోరాటానికి ముందు ఉభయ దేశాలు సైన్యాలు ఏ స్థానాలలో ఉన్నవో ఆ స్థానాలకు వెనక్కు వెళ్లాలని లీగ్ కౌన్సిల్ కోరింది సరిహద్దు సమస్య పరిష్కారానికి తరువాత శాంతి సంప్రదింపులు ప్రారంభంకావాలని కౌన్సిల్ కోరింది

సరిహద్దు సమస్య పరిష్కారానికి అరబ్ లీగ్‌చేసిన ప్రతిపాదనలను మొరాకో తిరస్కరించిందని గతరాత్రి మొరాకో విదేశాంగమంత్రి ప్రకటించారు

లీగ్ ప్రతిపాదనలు పనికి మాలినవనీ, అవి ఒక్క తూటిస్థచేత రూపొందించ బడినందున, వాటిని ఏకపక్ష ప్రతిపాదనలుగా తాము భావిస్తున్నామనీ అంతేగాక ఆల్జీరియాపోరణిని అవి బలపరుస్తున్నాయని ఆయన చెప్పారు.

కైరో రేడియో ప్రకటన

మొరాకో సైనికులు బాహాటంగా ఆల్జీరియా భూభాగాన్ని ఆక్రమించుకోబూనుకోవటంవల్ల, సరిహద్దు వివాదంగా కనుపించిన సమస్య పెద్ద దయ్యిందని కైరో రేడియో రాత్రి ప్రకటించింది.

ఆరేడియో ఇంకా ఇలా ప్రసారంచేసింది

ఈ దురాక్రమణ, చాలా కాలంగా అభివృద్ధి నిరోధక సామ్రాజ్యవాదం తయారుచేసిన పథకంలో ఒక భాగమే. ఆల్జీరియా సోషలిస్టు విధానాలను చిన్నాభిన్నం చేయడానికి సామ్రాజ్యవాదం పన్నిన కుట్రయిది బెన్‌బెల్లాకు వృతి లేకంగా ఆల్జీరియాలో కనిపియా తిరుగుబాటు చేసిన తరుణంలోనే ఈ దాడి జరగటం యాదృచ్ఛికం కాదు

మొరాకో ఆక్రమించుకొన్న భూభాగాలు బచ్చితంగా ఆల్జీరియాకు చెందినట్టి వి. ఈ దురాక్రమణ సామ్రాజ్యవాదుల ప్రాత్ర ఎత్తుగడకు చిహ్నం. సోషలిస్టు పథన పురోగమిస్తున్న ఆరబ్‌దేశాల పురోగమనాన్ని ఆపు చేయడానికి సామ్రాజ్యవాదులు విఫల ప్రయత్నాలు చేస్తున్నారు.

నాజర్ ప్రకటన

ఆల్జీరియా - మొరాకో సరిహద్దు వివాద పరిష్కారానికి మార్గం కనుగొనేందుకు జరిగే శిఖరాగ్ర సమావేశానికి ఆల్జీరియా, మొరాకో, ట్యునీషియా లైబీరియా దేశాధినేతలను తాను ఆహ్వానించానని ప్రెసిడెంట్ నాజర్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ తగాదాను గురించి రేడియోలో ఆయన మాట్లాడుతూ "యిది ఆల్జీరియాకు వ్యతిరేకంగా మొరాకో చేసిన దురాక్రమణగా' అభివర్ణించారు

ఆల్జీరియా-మొరాకో సరిహద్దు తగాదాలో అరబ్‌రిపబ్లిక్ ప్రత్యక్షతోక్కం కల్గించు కుంటున్నదని పారిస్‌లోని మొరాకో రాయబార కార్యాలయం ప్రకటించింది.

ఆల్జీరియా-మొరాకో సరిహద్దులను తక్షణ రక్షణ మంత్రి, ఆల్జీరియా రక్షణ మంత్రితో కలిసి సందర్శించారని ఆ ప్రకటనలో ఉంది

తమకు ఎట్టుబడిన కొంతమంది తూటిస్ట మిలిటరీ అధికార్లు తాము ఆల్జీరియా సైనికులకు తరిపిడు నిచ్చేందుకు వెళ్ళుతున్నట్లు చెప్పారని, విదేశాలనుండి భారీ ఆయుధాలకోసం ఆల్జీరియా ఎదురుచూస్తున్నదనీ వారు చెప్పారని ఆ రాయబార కార్యాలయం ప్రకటించింది సరిహద్దు సమస్యను ఆల్జీరియాయే లేవదీసిందని ఆ ప్రకటనలోఉంది.

గూడూరులో భారీవర్షం

గూడూరు, అక్టోబరు 22

నెల్లూరుజిల్లా గూడూరు ఎమ్‌ఎం ఎంబసీలు వంతెనవద్ద బ్రింకురోడ్డుమీదకు నిన్నటిరోజు ఉదయం పొర్లిపారడంతో ఘనపు 40 అడుగుల పెద్ద గండి చేర్పడి ప్రయాణం ఆగిపోయింది మద్రాసు నుంచి నెల్లూరు విజయవాడ వెళ్ళే బస్సులు లారీలు, కాదులు గూడూరుటపుపులో నిలబడిపోయినవి.

గత సంవత్సరం ఎంబసీలు వంతెన జరగబడినది బ్రింకురోడ్డు ప్రక్కనుంచి స్థి 6 సిమెంటు గొట్టాలు పెట్టి రోడు వేర్పాటు చేశారు.

తాడేపల్లిగూడెంలో భారీవర్షం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 21

నేటిఉదయంనుండి ఇక్కడనుండి తెంపిలేకుండా భారీవర్షం కురియుచున్నది ఎల్లవు ప్రాంతము లన్నీ జలమయమైనవి వర్షాకాలము ప్రారంభం నుండి ఇంతటి భారీ ఎత్తున వానలేని కాణక మున మెట్ట ప్రాంతము వస్తాదులకు నష్టం వాటిల్లింది బోరింగు ఆధారంతో ఊడ్చిన వరి పైరులకు తెగుళ్ల గలిగి నష్టపడినవి.

ఈ ప్రాంతమున పై ఎస్టేటులకు కోడు ఎల్లపు ప్రాంతములు (కాలువ పొగు) గల పతి పంగడము హెచ్చుగానున్నటుపంటి "అక్కుల్లు" ముడుగుగా ఊడ్చిన సన్నము తనికి రెండు దినములుమంచి భారీ ఎత్తున సాగుచున్నది. కాని ఈ అమిత వర్షములవలన వెన్నుపున్న ఎంతు రాలిపోయి గింజ పూర్తిగా గట్టిపడలేని ప్రమాదమున్నదని దాని వలన పంట దిగుబడి తగ్గునని రైతులు అంటున్నారు (ని. వి)

ఎక్కువ డబ్బు సంపాదించండి

1964 క్యాలండర్లు మరియు డైరీలకొరకు ఉచిత ఏజెన్సీ పరటుంకై వ్రాయండి.

IMPERIAL CALENDAR Co, Pvt Ltd.
20, Sova Bazar St, Calcutta-5

డాక్టరుగా నుండండి

ఇంటివద్ద పోస్టు ద్వారా హోమియో చదివి గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజి డిప్లొమాపొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము

వివరములకు:
INDIAN HOMOEOPATHIC COLLEGE (VAV)
JULLUNDUR CITY.

డబ్బు సంపాదించండి

పార్టుటైమ్ / ఫుల్‌టైమ్ ఉద్యోగులు ద్వారా స్త్రీలు / పురుషులు రు. 100 నుండి 250 వరకు సంపాదించండి. అక్షరజ్ఞత, అనుభవము అక్కరలేదు ఇంగ్లీషులో వ్రాయండి.

Russa Business Employment Bureau
16/1022 Arya Samaj Road, Delhi 5

ట్రాక్టర్-మెకానిక్ శిక్షణ

డ్రైవర్లకు మంచి అవకాశం

ఉచితం

రష్యన్ ఇంజనీరు అధ్యాపకులుగా కలకత్తాలో 4-11-63 నుండి 3-12-63 వరకు అనగా ఒక నెలరోజులు రష్యన్ ట్రాక్టర్ సర్వీసింగ్, ఆపరేషన్ మొదలగు టెక్నికల్ విషయాలపై ట్రయినింగు స్కూలులో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడినవి

రష్యన్ ట్రాక్టర్ల నడికంగా వాడుతున్న ఆంధ్ర రైతులు తామగాని, తమ డ్రైవర్లగాని యీ స్కూలులో శిక్షణపొందుటద్వారా తమ కార్యక్షేత్రపు నైపుణ్యతను మరింత అభివృద్ధి చేసుకోగలరని, యీ సదవకాశాన్ని సద్వినియోగం చ్యుకోగలరని ఆశిస్తూ, తమ దరఖాస్తులను 31-10-63 లోగా మీకు అందజేయగలరని నమ్ముచున్నాం వ్యవధి అంతగా లేనందున త్వరపడమని మనవి. తగు ఏర్పాట్లు మేము చేయగలం

నవభారత్ అగ్రికల్చరల్ అండ్ కమర్షియల్ కార్పొరేషన్

ప్రకాశంరోడ్, విజయవాడ-2.

మన్ సాన్ రాఫిల్

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి వారియొక్క ఆధ్వర్యముక్రింద నిర్వహించబడుచున్నది.
(జి. ఓ. ఎమ్ యస్. నెం. 1331 తేది 28-9-63 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారి అనుమతి పొందినది)

రెండు మొదటి బహుమతులు రు. 55,000/- ఒక్కొక్కటి
రెండు ద్వితీయ బహుమతులు రు 15,000/- ఒక్కొక్కటి
రెండు తృతీయ బహుమతులు రు. 5,000/- ఒక్కొక్కటి
మరియు అదేవిధంగా షుమారు 580 బహుమతులు కలవు

చందా రేట్లు: ఒక టిక్కెట్టు రు. 1/-, 18 టిక్కెట్లు. రు. 12/-లుమాత్రమే

మన్ సాన్ రాఫిల్
ప్రతివారి యొక్క రాఫిల్

ఇది విద్యాసంస్థలయొక్క సహాయార్థం మహారాజా అలక్ నారాయణ్ సొసైటీ అఫ్ ఆర్ట్స్ మరియు సైన్సువారిచే నిర్వహించబడుచున్నది. దీనికి సంబంధించిన కౌన్సిల్ సభ్యులలో దిగువ తెలిపిన ప్రముఖ వ్యక్తులు గలరు.

(1) గౌరవనీయులైన శ్రీ పి. వి. జి రాజు, విద్యాశాఖామంత్రి ఆంధ్రప్రదేశ్.
(2) గౌరవనీయులైన శ్రీ ఎం ఆర్ అప్పారావు, పౌరసంక్షేమ శాఖామంత్రి, ఆంధ్రప్రదేశ్.
(3) పద్మభూషణ్ లెఫ్టినెంట్-కర్నల్ డా॥ విజయానంద, ఎం పి, మహారాజకుమార్, విజయనగరం.
(4) డా॥ స్వామి జ్ఞానానంద, మెనేజింగ్ ట్రస్టీ కౌన్సిల్ చైర్మన్ న్యూక్లియర్ ఫిజిక్స్ ప్రధానాధ్యాయుడు, ఆంధ్ర యూనివర్సిటీ.
(5) శ్రీ వి ఆర్ చిత్రా, బోర్డు ఆఫ్ స్టడీస్, ఆలిండియా చేనేతల బోర్డుచైర్మన్
(6) శ్రీ డి నరసరాజు, అడ్వకేటు జనరల్, ఆంధ్రప్రదేశ్, మరియు ఇతర ప్రముఖ వ్యక్తులుగలరు

మీరు సహాయంచేసే ప్రతిఒక్క నయాపైసా విద్యా నిమిత్తమై వినియోగించబడును.

ప్రజలలో బాగా పెచ్చు కీర్తి, ప్రతిష్టలు కలిగిన వ్యక్తులచే ఏర్పడిన కమిటీచే యీ లాటరీ వ్యవహారములన్నియు నిర్వర్తించబడును.

ఇండియాలో తెల్ల గొప్పలాటరీ నిర్వహించుటలో అరవేరి అనుభవము కలిగిన ప్రవీణులద్వారా దీని కార్యక్రమం అంతయూ నిర్వహించబడును

ముగింపు: 11-1-1964 * డ్రా: 20-2-1964

ఇతరవిధములైన వివరముల కొరకు దిగువ చిరునామాకు వ్రాయండి

మన్ సాన్ రాఫిల్,
రాఫిల్ కార్యాలయం :: విజయనగరం-3

పరమానందము

గొల్లభామ మార్కు గడ్డ పాల డబ్బా మూత తియండి — ఉత్తేజాన్ని కల్గించే పుష్టికర పదార్థమే నిండాగల డబ్బాను తెరిచారన్నమాట. ఎందుకంటే ప్రతి గొల్లభామ డబ్బా శుద్ధమైన తియని తాజా పాలు రుచికరంగా మిగడంత చిక్కగా గట్టిపరచబడి నిండి తొణికిన లాడుతూంటుంది కుటుంబంలో అందరికి ఇష్టమైన శుద్ధమైన పాల సత్తువను రుచికరంగా అనుభవించడానికి, ఉత్తేజాన్ని కల్గించి పరమానందాన్ని పొందించడానికి గొల్లభామ గడ్డ పాలు విశిష్టమైనవి!